# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 187 | గురువారం 03-07-2025 | పేజీలు : 12 | వెల-3




మంత్లీ ఫైనాన్స్' పేరుతో
సామాన్యులను మోసం
ఆధార్, పాన్ కార్డులు సేకరించి...
వాటి ద్వారా బ్యాంక్ ఖాతాలు,
సిమ్‌లు తీసి... రిటైల్ అవుట్లెట్లలో
వందలాది స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్
వస్తువులు కొనుగోలు






పల్లె వెలుగు కర్నూలు బ్యూరో




2లో

# ఫైనాన్స్ ఉచ్చులో 57 కుటుంబాలు

# బండారం వెలుగులోకి

## ఏ రాష్ట్రంలో అభివృద్ధి చెందని విధంగా రాష్ట్రంలో ఎయిర్‌పోర్ట్స్‌అభివృద్ధి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు విమానాశ్రయం నుండి కర్నూలు- విజయవాడ
విమాన సర్వీస్ లు ప్రారంభం
వారం లో 3 రోజుల పాటు విమాన సర్వీస్ లు
కర్నూలు జిల్లా ప్రజలు ఈ సర్వీసును
సద్వినియోగం చేసుకోవాలి
కర్నూలు ఎయిర్ పోర్టు అభివృద్ధికి
మరిన్ని చర్యలు తీసుకుంటాం
కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు
రామ్మోహన్ నాయుడు

2లో

# కల్యాణి టీచర్ పాఠాలు...

## విద్యార్థిగా మారిన మంత్రి నారా లోకేశ్!



**ఆ సింగిల్ టీచర్ కృషికి మంత్రి లోకేశ్ ఫిదా**
**తన నివాసానికి ఆహ్వానించి అరుదైన సత్కారం!**
**'షైనింగ్ టీచర్' పురస్కారం అందజేత**

అది ఉండవల్లిలో ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నివాసం... కానీ, ఇవాళ ఒక తరగతి గదిలా మారిపోయింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఓ విద్యార్థిలా మారిపోగా... ఒక ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ప్రభుత్వ బడుల బలోపేతంపై పాఠాలు చెప్పారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో ఎలాంటి మార్పులు తీసుకురావాలో వివరించారు. ఈ అరుదైన, స్ఫూర్తిదాయక సన్నివేశం మంత్రి నారా లోకేశ్ నివాసంలో ఆవిష్కృతమైంది. మూసివేత దశలో ఉన్న పాఠశాల రూపురేఖలు మార్చి, తన అంకితభావంతో ఆదర్శంగా నిలిపిన కర్నూలు జిల్లా ఉపాధ్యాయురాలు ఎం. కల్యాణి కుమారిని మంత్రి లోకేశ్ అసాధారణ రీతిలో గౌరవించారు. ఆమెకు 'షైనింగ్ టీచర్' పురస్కారం అందజేశారు.



# సుఖీభవకు సంసిద్ధం!

ఉమ్మడి జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం
అమలుకు కసరత్తు పూర్తి
ఎట్టకేలకు సిద్ధమైన అర్హుల జాబితా
3.97,938 లక్షల మంది
రైతుల ఈకేవైసీలు ఖరారు
ఈనెల మొదటివారంలోనే కేంద్రం ఇచ్చే
డబ్బులతో కలిపి అన్నదాతాల ఖాతాల్లో జమ
పథకం వర్తించని రైతులు దరఖాస్తు
చేసుకునేందుకు నిన్నటి నుంచి అవకాశం
తద్వారా అర్హుల జాబితాకు అదనంగా మరో
4 వేల మంది జతవుతారని అంచనా
పథకం అమలుకు ఉమ్మడి జిల్లాకు రూ.636
కోట్ల వరకు నిధులు అవసరం

అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీడీపీ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథ కాన్ని మేనిఫెస్టోలో ప్రకటించింది. అందులో భాగంగా గత వైసీపీ ప్రభుత్వం ధగాతో మోస పోయిన రైతులను ఆదుకుంటామని





# ఓ పాపకు సీఎం చంద్రబాబు నామకరణం!

## 'షర్లిన్ ప్రశస్థ'...



# హిమాచల్‌లో జల విలయం..

## 51 మంది మృతి.. రెడ్ అలర్ట్ జారీ!

# ఫైనాన్స్ ఉచ్చులో 57 కుటుంబాలు... బండారం వెలుగులోకి

'మంత్లీ ఫైనాన్స్' పేరుతో సామాన్యులను మోసం చేసిన ఘటన కర్నూలులో వెలుగులోకి వచ్చింది. ఆధార్, పాన్ కార్డులు సేకరించి... వాటి ద్వారా బ్యాంక్ ఖాతాలు, సిమ్‌లు తీసి... రిటైల్ అవుట్లెట్లలో వందలాది స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చేసి...

వాటిని నగదుగా మార్చి మోసం చేసిన దారుణమైన ఘటన ఇది. వివరాల్లోకి వెళ్తే... వడ్డెగేరికి చెందిన ఆటో డ్రైవర్ సయ్యద్ రియాజ్ తన స్నేహితులు, బంధువులు సహా మొత్తం 57 మందిని మంత్లీ ఫైనాన్స్ పేరిట రవీంద్ర అనే వ్యక్తి మాటలు నమ్మి ఈ ఊబిలోకి నెట్టాడు. బాధితుల నుంచి ఆధార్, పాన్ డాక్యుమెంట్లు తీసి... వాటిని వినియోగించి... నగరంలోని వివిధ ఎలక్ట్రానిక్ షాపులలో లక్షలాది రూపాయల వస్తువులు తేవడంతో ఇప్పుడు ఆ కుటుంబాలపై రికవరీ భారం మోపబడింది.

**"5 వేల నుంచి 10 వేల వరకే డబ్బులిచ్చారు..."**

"ఇదంతా మంత్లీ ఫైనాన్స్ అని చెప్పి... అవసరమైన వారికి 5,000 నుంచి 10,000 రూపాయలు అప్పుగా ఇచ్చారు... కానీ మా ఆధార్, పాన్ ఆధారంగా లక్షల రూపాయల వస్తువులు తీసుకున్నారు" అంటూ బాధితులు వాపోతున్నారు.

**రవీంద్ర చేతివాటం ఇలా...** ఐడీఎఫ్సీ ఫైనాన్స్‌లో పని చేస్తున్నట్టు చెప్పుకున్న రవీంద్ర... రియాజ్ ఖాతాలో డబ్బులు వేసి... అతని చేత దాన్ని విత్‌డ్రా చేయించి... బాధితులకు చిన్న మొత్తాలు అందించి మిగిలిన సొమ్ము మింగేశాడు. కొన్ని నెలల పాటు ఇదే మాయజాలం కొనసాగిందని రియాజ్ పేర్కొన్నాడు.

**ఇందులో పోలీసుల నిర్లక్ష్యమూ...**

ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా... "ఈ ప్రాంత పరిధి కాదు... మూడో పట్టణకు వెళ్లి ఫిర్యాదు చేయండి" అంటూ తిప్పలు పెట్టారంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "మొబైల్‌ను ఐదు రోజులు జప్తు చేసి... చివరికి తిరిగి ఇచ్చినా... ఎలాంటి చర్యలు తీసుకోలేదు" అంటూ రియాజ్ వాపోయాడు.

**"మా కుటుంబాల జీవనం అస్తవ్యస్తమవుతోంది..."**

ఇప్పటికే కంపెనీలు బాధితుల ఇళ్లకు వచ్చి రికవరీకి ఒత్తిడి తెస్తుండటంతో... ఆ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డాయి. "మా ఆధార్ పాన్ డాక్యుమెంట్లను ఉపయోగించి చేసిన మోసాన్ని విచారించి... మా మీదున్న ఫైనాన్స్ భారం తొలగించాలి... నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అంటూ బాధితులు జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.

**"నాకు న్యాయం చేయండి... లేకపోతే..."**

"ఈ మోసానికి కారణం నేను కాదని... కానీ మిగిలిన బాధితుల ఆగ్రహం నా మీదకు వస్తోంది... ఇప్పుడు వారు నన్నే లక్ష్యంగా చిత్రహింసలకు గురిచేస్తున్నారు... ఈ సమస్య నుండి మమ్మల్ని రక్షించండి" అంటూ రియాజ్... పోలీసులను, జిల్లా అధికారులను వేడుకుంటున్నాడు.

# ఏ రాష్ట్రంలో అభివృద్ధి చెందని విధంగా రాష్ట్రంలో ఎయిర్పోర్ట్స్అభివృద్ధి




ఏ రాష్ట్రంలో అభివృద్ధి చెందని విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎయిర్పోర్ట్స్ ను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు.. బుధవారం కర్నూలు ఎయిర్పోర్ట్ లో కర్నూలు నుండి విజయవాడ విమాన సర్వీస్ లను కేంద్ర విమానయాన శాఖ మంత్రి ఢిల్లీ నుండి కింజరాపు రామ్మోహన్ నాయుడు వర్చువల్ గా ప్రారంభించారు.. కర్నూలు ఎయిర్ పోర్టు నుండి రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ , రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎంపీలు బైరెడ్డి శబరి, బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందరరేగా కేంద్ర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కర్నూలుకి సంబంధించి విజయవాడ కి కనెక్టివిటీ ఇవ్వడం ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. విజయవాడ – కర్నూలు ఫ్లైట్ ఎప్పుడు వేస్తారని ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న అందరు ప్రజాప్రతినిధులు అడుగుతూనే ఉన్నారన్నారు.. ఉమ్మడి కర్నూలు జిల్లాలకు, అనంతపురం జిల్లాకు ఈ కనెక్టివిటీ ఎంతో ఉపయోగకరమని తెలిపారు.. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు కొత్త ఎయిర్పోర్ట్ లను అభివృద్ధి చేయడం పై ప్రత్యేకమైన దృష్టి పెట్టారన్నారు... ఏ రాష్ట్రంలో ఎయిర్పోర్ట్స్ అభివృద్ధి చెందని విధంగా అభివృద్ధి చేయాలని, ఒక లాజిస్టిక్స్ హబ్ గా ఆంధ్రప్రదేశ్ ని తయారు చేయాలని, సీఎం ఎంతో పట్టుదలతో ఉన్నారన్నారు.. విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి ఇప్పుడు కర్నూలు, అలాగే కడపలో ప్రతి ఒక్క ఎయిర్పోర్ట్లో గతంలో కంటే ఈ సంవత్సరం కాలంలో అదనంగా ఫ్లైట్ సర్వీస్ లు స్టార్ట్ చేసి సుమారు 15% ఎడిషనల్ కెపాసిటీని మన రాష్ట్రం నుండి పెంచామన్నారు.. అదే విధంగా సివిల్ ఏవియేషన్ లో భోగాపురం, నెల్లూరు, అనంతపూర్, కుప్పం ఇలా రకరకాల ప్రాంతాల్లో కొత్త ఎయిర్పోర్ట్ లు స్టార్ట్ చేయడానికి చంద్రబాబునాయుడు గారి ఆదేశాలతో ముందుకు నడిపించడం జరుగుతుందన్నారు..అదే విధంగా కర్నూలు ఎయిర్పోర్ట్ ను డెవలప్ చేయాలని సీఎం గారు కూడా ఎప్పటికప్పుడు మాకు సలహాలు ఇవ్వడం జరుగుతోందన్నారు..ప్రస్తుతం ఈ సర్వీస్ 3 రోజులు నడిచేలా ప్రారంభించామని, అతి త్వరలో. 7 రోజులు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. కర్నూలు ఎయిర్పోర్ట్ నుండి అదనపు కనెక్టివిటీ లు ఇచ్చేందుకు కూడా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామన్నారు... కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ శరవేగంగా అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళుతున్నామన్నారు.. కర్నూలు నుండి అనంతపురం వరకు 5 ముఖ్యమైన ఇండస్ట్రియల్ రంగాలఅభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందన్నారు..ముఖ్యంగా ఓర్వకల్లు నోడ్ లో డ్రోన్ హబ్ ను తయారు చేయాలని, ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్, డిఫెన్స్ తదితర ఇండస్ట్రియల్ సెక్టార్ ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.. కర్నూలు ప్రాంతం అభివృద్ధి చెందడంలో ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కీలక పాత్ర పోసిస్తుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అలాగే కర్నూలు ఎయిర్పోర్ట్లో నైట్ ల్యాండింగ్ చేసేందుకు కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.. కర్నూలు జిల్లా ప్రజలు ఈ సర్వీసును సద్వినియోగం చేసుకొని 100% ఆక్యుపెన్సీ ఉండే విధంగా సహకరించాలని, ఎయిర్ పోర్ట్ సేవలను ప్రోత్సహించాలని కేంద్రమంత్రి విజ్ఞప్తి చేశారు.. రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు – విజయవాడ ఫ్లైట్ ను ప్రారంభించిన ఇండిగో సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.. తాను కట్టించిన ఎయిర్పోర్ట్ లో ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.. అదేవిధంగా ఇంకా పలు ప్రాంతాలలకు ఫ్లైట్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపుతామని, వాటిని ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రిని కోరారు..అదేవిధంగా కర్నూలు ఎయిర్ పోర్ట్ లో నైట్ ల్యాండింగ్ ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతం ఇండస్ట్రియల్ హబ్ గా మారుతున్నందున రాబోయే కాలంలో ఇది చాలా అవసరమని తెలిపారు.. కర్నూలు ఎయిర్ పోర్ట్ నుండి ప్రతిరోజు ఫ్లైట్లు తిరిగే విధంగా కూడా చర్యలు తీసుకోవాలని, ఉదయం ఏడు గంటలకు ఇక్కడ ఎయిర్ పోర్ట్ నుంచి విజయవాడకు వెళ్లే విధంగా, అదేవిధంగా విజయవాడ నుంచి సాయంత్రం ఐదు గంటలకు కర్నూలు ఎయిర్పోర్ట్ కు వచ్చే విధంగా ఫ్లైట్ టైమింగ్స్ మార్చాలని మంత్రి కేంద్ర మంత్రిని కోరారు.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలు – విజయవాడ ఫ్లైట్ సర్వీసులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కృషి వల్ల ఇది సాధ్యమైందని తెలిపారు.. ఈ సర్వీసులను ప్రారంభించడం పట్ల అనంతపురం, కర్నూలు జిల్లాల ప్రజలు సంతోషపడుతున్నారని తెలిపారు.. అదే విధంగా కర్నూలు ఎయిర్పోర్టులో నైట్ ల్యాండింగ్ ఏర్పాటుకు కూడా కృషిచేయాలని మంత్రి కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు..ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్ ఉండడం వల్ల చాలామంది పారిశ్రామికవేత్తలు తరచుగా ప్రయాణించవలసిన అవసరం ఉంటుందని, అందువల్ల కర్నూలు ఎయిర్పోర్ట్ లో నైట్ లాండింగ్ ఏర్పాటుకు కూడా క



ృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈరోజు సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇదే రోజు ఓర్వకల్లు విమానాశ్రయం నుండి విజయవాడకు కొత్త విమాన సర్వీసు ప్రారంభం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒక సంవత్సరం లోనే ఇది సాధించడం సంతోషంగా ఉందన్నారు.. అలాగే మరింత అభివృద్ధితో ఈ విమానాశ్రయం రూపు రేఖలు మార్చాలని, %శ్రీ% నైట్ ల్యాండింగ్ సౌకర్యం కూడా కల్పించాలని పార్లమెంటు సభ్యులు కేంద్రమంత్రి ని కోరారు... నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి మాట్లాడుతూ కర్నూలు నుండి విజయవాడ కు విమాన సర్వీసులను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు..అలాగే ఎయిర్పోర్ట్ మరింత అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని, నైట్ ల్యాండింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

కర్నూలు ఎయిర్ పోర్ట్ కు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఎయిర్పోర్ట్ గా పేరును అధికారికంగా ప్రకటించేలా ఎంపీ కేంద్ర మంత్రి కి విజ్ఞప్తి చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ కర్నూలు విజయవాడ విమాన సర్వీసులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి కృషి వల్లే ఈ ప్రాంతము ఇండస్ట్రియల్ హబ్ గా రూపొందిందని, కర్నూలు ఎయిర్పోర్ట్ ఏర్పాటు అయిందని ఎమ్మెల్యే తెలిపారు. విజయవాడ వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉండేదని, ఈ సర్వీసులను ప్రారంభించడం వల్ల పారిశ్రామికవేత్తలకు, ఉద్యోగులకు, రాజకీయ నాయకులకు చాలా ఉపయోగముంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ముందుగా కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, కర్నూలు విజయవాడ ఇండిగో విమాన సర్వీస్ లను జెండా ఊపి ప్రారంభించారు.. అనంతరం భీమప్ప పూజారి అనే ప్యాసింజర్ కి మొదటి బోర్డింగ్ టికెట్ ను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే, జేసీ అందచేశారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, ఇండిగో కంపెనీ రీజినల్ హెడ్ ఆఫ్ సెక్యూరిటీ జిబు జాన్, అసిస్టెంట్ మేనేజర్, కౌశల్, రీజినల్ మేనేజర్, ప్రశాంత్ , రీజినల్ మేనేజర్ సేఫ్టీ జాక్సన్ జార్జ్ లు తదితరులు పాల్గొన్నారు......

# సుఖీభవకు సంసిద్ధం!

ప్రకటించిం ది. ఈ నేపథ్యంలో గతనెల్లో ప్రభుత్వం జిల్లాల వారీగా రైతుల వివరాలను వ్యవసాయశాఖ అధి కారులకు పంపింది. జాబితా ప్రకారం రైతుల్లో అర్హులు ఎందరు? అనర్హులు ఎందరో తేల్చాలని ఆదేశించింది. దీంతో దాదాపు మూడు వారాలు జిల్లాల వారీగా అధికారులు గ్రామస్థాయిలో రైతు ల వివరాలు పరిశీలించారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నవారు, భూస్వాములు, ఆదాయపు పన్ను పరిధిలో ఉన్న వారి వివరాలను స్థానిక రెవెన్యూ అధికారుల ద్వారా పరిశీలించారు. వీటిని పరిశీ లించి అర్హులైన రైతులను గుర్తించారు. ఆతర్వాత వీరి ఈకేవైసీ కూడా పూర్తిచేశారు. ఇలా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పథకానికి 3,97,938 మంది రైతులు అర్హులుగా లెక్క తేల్చారు. వీరందరి ఈ కేవైసీలు అన్నీ పక్కాగా నిర్ధారించి డబ్బులు జమ చేయడానికి వీలుగా జాబితా ఖరారు చేశారు. ఇందులో కాకినాడ 1.49,764 మంది రైతులు పథకానికి అర్హత సాధించారు. అయితే ఇదివరకు ప్రభుత్వం పంపిన జాబితాను క్షుణ?ంగా పరిశీ లించగా 21వేల మంది అనర్హులుగా తేలారు. వీటిని మినహాయించి మిగిలిన రైతుల వివరా లను పరిశీలించి అర్హులుగా ఖరారు చేశారు. కోన సీమ జిల్లాలో 1,34,797 మంది రైతులు అర్హులు గా నిర్ధారణ అయ్యారు. అత్యధికంగా లబ్ధిదారు లు ఐ.పోలవరం మండలంలో 6,140 మంది ఉ న్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 1,13,377మంది అర్హులుగా తేలారు. 1,962మంది వివిధ కారణా లతో అనర్హులుగా అధికారులు గుర్తించారు. అయితే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 98 శాతానికి పైగా రైతుల వివరాలు ఈకేవైసీ పూర్తి అయింది. మరోపక్క పథకానికి ఇంకా కొం దరు అనర్హులుగా ఉన్న నేపథ్యంలో వీరి నుంచి అర్జీలు స్వీకరించాలని ప్రభుత్వం నిర?యించింది. మ్యుటేషన్లు ఇంకా పూర్తికాని రైతులు, ఈనాం భూములు, ఆధార్ సీడింగ్ జరగని రైతులు వేగంగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. వీరి కోసం మంగళవారం నుంచి ప్రభుత్వం ఆన్‌లైన్‌లో అర్హుల పేర్లను పంపేలా వ్యవసాయ శాఖకు లాగిన్‌లో అవకాశం కల్పిం చింది. దీంతో స్థానిక రైతు సేవా కేంద్రాల్లో అర్జీలు స్వీకరించి పరిశీలన అనంతరం అర్హుల జాబితాలోకి చేర్చనున్నారు. అయితే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం ఖరారైన జాబితాకు అదనంగా నాలుగు వేల మంది వరకు జతయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. కాగా ఉమ్మడి జిల్లాలో పథకం అమలుకు కేంద్రం ఇచ్చే డబ్బులు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం రూ.636 కోట్ల వరకు నిధులు వెచ్చించాల్సి ఉంది.

**గతంలో మాదిరి కాకుండా..** వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా పేరుతో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు జగన్ ప్రభుత్వం తూట్లు పొడిచింది. కేవలం కేంద్ర వాటాతో కలిపి రూ.13,500 ఇచ్చి చేతులు దులిపేసుకుంది. పైగా అప్పట్లో రైతు భరోసా పేరుతో ఇచ్చిన డబ్బులు కూడా వాయి దాలపై వాయిదా వేస్తూ సకాలంలో డబ్బులు ఇవ్వకుండా అన్నదాతలను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. కొందరికే డబ్బులు ఇచ్చి మిగిలిన వారికి నెలల తరబడి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేయకుండా ఉసురుపోసుకుంది. నిధుల భారం తో అర్హులైన రైతులను పథకం నుంచి తప్పిం చేసి తూతూమంత్రంగా పథకాన్ని అమలు చేసిం ది. దీంతో అన్నదాతలు వైసీపీ ప్రభుత్వం తీరుపై అప్పట్లో ఎక్కడికక్కడ నిలదీసిన పరిస్థితి. ఈ నేపథ్యంలో రైతులకు అండగా ఉండడానికి చంద్రబాబునాయుడు అన్నదాత సుఖీభవ పథకాన్ని ఎన్నికల హామీలో భాగంగా ప్రక టించారు. అర్హులైన ప్రతి రైతుకు రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యం లో ఇటీవల బడ్జెట్‌లో ఈ పథకానికి రూ. 6,300 కోట్లు కేటాయించారు. అటు పథకం కూడా అర్హులైన రైతులు ఎంతమంది ఉంటే అంతమందికీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర? యించింది. బడ్జెట్ సాకుతో కోతలు వేయ కుండా అర్హులందరినీ పథకంలోకి చేర్చాలని వ్యవసాయశాఖను ఆదేశించింది. అయితే పథకం అమలు ఎప్పుడెప్పుడా అని రైతులు ఎదురుచూస్తోన్న తరుణంలో మంగళవారం కొవ్వూరులో పర్యటించిన సీఎం చంద్రబాబు రైతులకు తీపికబురు అందించారు. కేంద్రం త్వరలో ఇచ్చే డబ్బులతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ డబ్బులు జమ చేయనున్నట్టు సీఎం ప్రకటించారు. దీంతో రైతుల్లో సర్వత్రా ఆనందం వ్యక్తమవుతోంది.



# 'షర్లిన్ ప్రశస్థ'...

## ఓ పాపకు సీఎం చంద్రబాబు నామకరణం!

**తూర్పు గోదావరి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన**
**మార్గమధ్యలో పసిపాపతో ఎదురుచూసిన కుటుంబం**
**పాపకు పేరు పెట్టాలని ముఖ్యమంత్రిని కోరిన తల్లిదండ్రులు**
**'షర్లిన్ ప్రశస్థ' అని నామకరణం చేసిన చంద్రబాబు**
**ఆనందం వ్యక్తం చేసిన చిన్నారి తల్లి, మేనమామ**

ముఖ్యమంత్రి హోదాలో నిత్యం రాజకీయ, అధికారిక కార్యక్రమాలతో తీరిక లేకుండా గడిపే చంద్రబాబు ప్రజలతో మమేకం అయ్యేందుకు నిత్యం ప్రయత్నిస్తుంటారు. ఇలాంటి ఓ ఆసక్తికర సంఘటనే చంద్రబాబు తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో చోటుచేసుకుంది. తన పర్యటన మార్గంలో ఎదురుచూస్తున్న ఓ కుటుంబం అభ్యర్థన మేరకు, వారి పసిపాపకు ఆయన నామకరణం చేసి ఆ కుటుంబాన్ని ఆనందంలో ముంచెత్తారు. వివరాల్లోకి వెళితే... సీఎం చంద్రబాబు నిన్న తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించారు. ఆయన కాన్వాయ్ వెళ్లే మార్గంలో, ఓ కుటుంబం తమ పసిపాపతో నిరీక్షిస్తూ కనిపించింది. వారిని గమనించిన చంద్రబాబు తన వాహనాన్ని ఆపి, వారి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందరరేగా, ఆ చిన్నారి తల్లిదండ్రులు తమ బిడ్డకు ముఖ్యమంత్రే పేరు పెట్టాలని కోరారు. వారి అభ్యర్థనను మన్నించిన చంద్రబాబు, పాపను ప్రేమగా చేతుల్లోకి తీసుకున్నారు. ఏ అక్షరంతో పేరు మొదలవ్వాలని వారిని అడగ్గా, 'ఎస్' (%ూ%) అక్షరంతో వచ్చేలా పెట్టమని వారు సూచించారు. అక్కడున్న వారితో కాసేపు ముచ్చటించిన అనంతరం, చిన్నారిని ముద్దాడి 'షర్లిన్ ప్రశస్థ' అని పేరు పెడుతున్నట్లు ప్రకటించారు. తమ బిడ్డకు స్వయంగా ముఖ్యమంత్రే పేరు పెట్టడంతో ఆ కుటుంబం సంతోషంలో మునిగిపోయింది. పాప తల్లి అశ్విని, మేనమామ సునీల్ మాట్లాడుతూ, తమ చిన్నారికి ముఖ్యమంత్రి నామకరణం చేయడం ఎంతో ఆనందంగా ఉందని, ఇది తమ జీవితంలో మరిచిపోలేని అనుభూతి అని తెలిపారు.

# కల్యాణి టీచర్ పాఠాలు... విద్యార్థిగా మారిన మంత్రి నారా లోకేశ్!

**ఒంటి చేత్తో చరిత్ర.. స్ఫూర్తిదాయక ప్రస్థానం**

కర్నూలు జిల్లా, పత్తికొండ మండలం, జేఎం తండాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల. 2017లో కల్యాణి కుమారి అక్కడికి బదిలీపై వెళ్లేనాటికి, 14 మంది విద్యార్థుల నమోదు ఉంటే, బడికి వచ్చేది కేవలం ఇద్దరే. ఏ క్షణంలోనైనా మూతపడే ప్రమాదంలో ఉన్న ఆ బడిని ఆమె సవాలుగా స్వీకరించారు. సొంత ఖర్చులతో పాఠశాలకు రంగులు వేయించి, అదనపు స్టడీ మెటీరియల్ అందించి, ఇంటింటికీ తిరిగి తల్లిదండ్రులకు ప్రభుత్వ బడిపై నమ్మకం కలిగించారు. ఆమె నిరంతర కృషితో విద్యార్థుల సంఖ్య 53కి చేరింది. కేవలం సంఖ్య పెంచడమే కాదు, నాణ్యమైన విద్యను అందించి 23 మంది విద్యార్థులను గురుకుల పాఠశాలల్లో, ఒక విద్యార్థిని ప్రతిష్టాత్మక నవోదయ విద్యాలయంలో చేర్పించి తన ప్రత్యేకతను చాటుకున్నారు.

**టీచర్‌కు విద్యార్థిగా మారిన లోకేశ్** కల్యాణి కుమారి కృషి గురించి తెలుసుకున్న మంత్రి లోకేశ్, ఆమెను కుటుంబంతో సహా ఉండవల్లిలోని తన నివాసానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. 'షైనింగ్ టీచర్' పురస్కారంతో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ ఒక విద్యార్థిలా మారి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై కల్యాణి కుమారి నుంచి ఎంతో ఓపికగా సలహాలు విన్నారు. ఆమె సూచనలను తప్పక అమలు చేస్తామని హామీ ఇచ్చారు. "ఒక సింగిల్ టీచర్‌గా ఉండి, పాఠశాల రూపురేఖలు మార్చి, పెద్ద సంఖ్యలో అడ్మిషన్లు తీసుకురావడం ఒక చరిత్ర. మీ నుంచి ఎంతో నేర్చుకోవచ్చు" అంటూ ఆమెను ప్రశంసించారు.

**ప్రభుత్వ బడుల బలోపేతానికి సూచనలు** ఈ సందరరేగా కల్యాణి కుమారి మాట్లాడుతూ, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో అదనంగా మరో ఉపాధ్యాయుడిని నియమిస్తే ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని సూచించారు. తరచూ తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించడం, విద్యార్థులను ప్రోత్సహించేందుకు 'స్టార్ ఆఫ్ ది వీక్' వంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా తాను విజయం సాధించానని వివరించారు. ఆమె సూచనలను శ్రద్ధగా విన్న లోకేశ్, రాష్ట్రంలో 9,600 పాఠశాలలకు తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉన్నారని, ఈ విధానాన్ని మరింత విస్తరిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలపైనే తమ ప్రభుత్వం దృష్టి సారిస్తుందని, డీఎస్సీ అడ్డంకులు తొలగించి నియామకాలు చేపడతామని భరోసా ఇచ్చారు. కల్యాణి కుమారి వంటి ఎందరో అంకితభావం కలిగిన ఉపాధ్యాయులే ప్రభుత్వ విద్యా వ్యవస్థకు వెన్నెముక అని, వారిని కలిసి, వారి సలహాలు స్వీకరించి విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఒక మంత్రి హోదాలో ఉన్న వ్యక్తి తనను ఇంటికి పిలిచి గౌరవించడం తన జీవితంలో మరిచిపోలేని అనుభూతి అని కల్యాణి కుమారి ఆనందం వ్యక్తం చేశారు.

# సుపరి పరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నరసింహస్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియలి నాని తమ్ముడు అక్క వదిలేస్తుందేమో కానీ బావ వదలడు**



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 2** అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలో ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తిచేస్తూ ఓటమి ప్రభుత్వం ప్రజలకుసు పరిపాలన అందిస్తుందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు బుధవారం అహోబిలంలో ప్రభుత్వం చేసిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పిన మాట ప్రకారం విడుదల చేయడం జరిగిందన్నారు అలాగే భూహక్కు చట్టంను రద్దు చేయడం జరిగిందన్నారు గత వైసిపి ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లారన్నారు. అలాగే వైసిపి లో గెలిచిన 11 మంది ఎమ్మెల్యేలు ఎందుకు అసెంబ్లీకి రావడం లేదని వాళ్లు రాకున్నా కూడా ప్రభుత్వమిచ్చి జీతాలు మాత్రం తీసుకుంటున్నారని ఆమె విమర్శించారు టిడిపి ఎమ్మెల్యేలు 23 మంది ఉన్న కూడా అసెంబ్లీకి వెళ్లి ప్రశ్నించడం జరిగిందన్నారు. డోర్ టు డోర్ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిన మేలులను ప్రతి ఒక్కరికి వివరించారు. అలాగే ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి ని ఉద్దేశించి మాట్లాడుతూ ,తమ్ముడు నాని ఇకనైనా మారాలని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజెంద్రారెడ్డి ని ఉద్దేశించి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడారు.నంద్యాలలో మూడు రోజుల క్రితం ఏదో సభ లో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజెంద్రా రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఏ పని చేయాలన్నా ఆళ్లగడ్డ లో అక్క బావకు పన్నులు కట్టాలని చెప్పారని ఆధారం లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరి కాదన్నారు. తమ్ముడు నాని మేము వసూళ్లు చేస్తున్నామని ఆధారాలు చూపకుండా మాట్లాడుతున్నారని మీరు అధికారం లో వున్నప్పుడు కూడా మపై బురద చల్లారని గుర్తు చేశారు. అహోబిలం లో తలనీలాలు సంబంధించి వసూళ్లు చేస్తున్నారని చెప్తున్నారు తల నీలాలు దొంగతనం చేసిన సిబ్బందినీ సస్పెండ్ చేస్తే విధుల్లోకి తీసుకోవాలని సిఫారసు చేసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. అంగన్వాడీ కేంద్రాలో గుడ్లు పాలు సరుకులు మీ అమ్మ గారు కొట్టేశారు అని గుర్తు చేశారు. మీ హయాంలో కాంట్రాక్టర్ లకి పనులు అప్పజెప్పి ఇబ్బందులు చేశారన్నారు. ఇటీవల జరిగిన టోల్ గేట్ వేలానికి సంబంధించి వైకాపా వారు పాల్గొనకుండా చూస్తానని 25 లక్షలు కమిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశావా లేదా అని ఆమె ప్రశ్నించారు. ఆ విషయంనా దృష్టికి వచ్చి సవాలు పెట్టాల్సిందే అని చెప్పి పోలీస్ బందోబస్తుకీ వస్తే వైకాపా వారు వేలానికి వచ్చి పాల్గొనలేదన్నారు. వేలానికి రాకుండా తప్పుడు కేసులు ఎవరి పైన పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు.60,40 శాతాలు కమిషన్ గురించి మాతో చర్చించిన విషయాలను బయట పెట్టాల్సి వస్తుందన్నారు. రాజీకి ఒప్పుకోకుంటే సాక్షి పత్రికలో రాయిస్తానని పై వారితో చెప్పిస్తానని అని చెప్పారా లేదా మీ ఇంటి దేవుడు నరసింహస్వామి మీద ఒట్టేసి చెప్పాలన్నారు.

# పల్లె వెలుగు వార్తకు స్పందన

# నిలిచిన నీళ్లు తొలగించేందుకు చర్యలు





## అవగాహన కల్పించిన ఆరోగ్యశాఖ అధికారులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 2 :** బండి ఆత్మకూరు లోని కురువపేటలో సిమెంటు రోడ్డుపై నిలువ ఉండిపోయిన నీటిని తొలగించేందుకు పంచాయతీ శాఖ అధికారులు చర్యలు చేపట్టే పనికి పోనుకున్నారు. కురువ పేటలో నిలచిన నీటితో కాలనీవాసుల అవస్థలు అన్న శీర్షిక పల్లె వెలుగులో మంగళవారం ప్రచురితమైన వార్తకు అధికారులు సందర్శించారు. ఈ మేరకు బుధవారం ఉదయమే పంచాయతీ కార్యదర్శులు అక్బర్ చక్రధర్ హరిత రాయబారులతో కలిసి కురువపేట కాలనీని సందర్శించారు. సిమెంట్ రోడ్డుపై నిలిచి ఉన్న నీటిని పరిశీలించారు. సిమెంటు రోడ్డు యగుడుదిగుడుగా ఉండటం వల్ల నీరు నిల్వ ఉండిపోతుందని గుర్తించారు. దీనికి తోడు రోడ్డుపై కొళాయి కి సంబంధించిన ఆ నీరు కూడా రోడ్డుపై నిలిచిపోతూ ఉందన్న విషయాన్ని కూడా పంచాయతీ అధికారులు గుర్తించారు. సిమెంటు రోడ్డుకు ఇరుపక్కల డ్రైనేజీ నిర్మాణం కూడా లేదన్న విషయాన్ని కూడా గుర్తించారు. హరిత రాయబారులను అక్కడికి రప్పించి రోడ్డుపై నిలిచిన నీటిని తొలగించే చర్యలు చేపడుతున్నారు. దీనికి తోడు కొళాయి కి సంబంధించిన లీకును మరమ్మతు చేసే పనులకు కూడా కోరుకుంటున్నారు. సమస్యను వెలుగులోకి తెచ్చిన పల్లె వెలుగుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. అంతకు ముందు రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య కార్యకర్త చక్రధర్ ఆశా వర్కర్లతో కలిసి కురువపేట కాలనీని సందర్శించారు. మీరు ఇలా రోడ్డుపై నిలిచి ఉంటే దోమలు చేరిపోయి ప్రజలు రోగాలు బారిన పడతారని కాలనీ వాసులకు సూచించారు దోమలు వ్యాప్తి చెందకుండా మురికినీటిపై వేస్ట్ ఆయిల్ ను చెల్లించారు. పరిసరాలను కాలనీవాసులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మీరు కూడా ఆరోగ్యంగా ఉంటారని ప్రజలకు ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి సూచించారు.

# గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది





**జగన్ పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారు**

**కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సపరిపాలన సాగిస్తుంది**

**ఎన్నికల హామీలను 90 శాతం అమలు చేసాం...**

**ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సపరిపాలన అందిస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...నగరంలోని 15వ వార్డు బుధవారపేటలో నిర్వహించిన సపరిపాలనలో తొలి అడుగు కార్యాక్రమంలో రాష్ట్ర మంత్రి టీజి భరత్ తో కలిసి అయన పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి, ఎంపీ తెలియజేసారు...అనంతరం ఎంపీ నాగరాజు మాట్లాడుతూ గత వైసీపి ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందన్నారు...జగన్ అరాచక పాలనతో విసుగుచెందిన రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి 94 శాతం సీట్లతో అధికారం ఇచ్చారన్నారు..ఏడాది పాలనలోనే రెట్టింపు సంక్షేమం, పథకాలతో పాలన సాగిస్తుందన్నారు.. ఇక ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 90శాతం నేరవేర్చమన్న ఆయన.. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు..ఈ కార్యక్రమంలో 15 వ వార్డు కార్పొరేటర్ శివమ్మ, వార్డు ఇంచార్జి పాపన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు...

# రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలపడమే చంద్రబాబు ధ్యేయం





## మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

**ఆదోని రూరల్ పల్లె వెలుగు జూలై 1** భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలపడమే తన ధ్యేయంగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని దిబ్బనకల్ గ్రామంలో సుపరిపాలనలో కూలి అడుగు అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆదోని నియోజకవర్గం లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి-సంక్షేమంపై సుపరిపాలన గురించి కరపత్రాలు పంచుతూ, ప్రజాభిప్రాయ సేకరణ జరిగిందన్నారు. స్థానిక ప్రజలు సైతం గత వైసిపి జగన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాల అమలులో వివక్షతకు గురైయ్యామని, కానీ చంద్రబాబు నాయుడు పాలనలో సంక్షేమ పథకాలు ఎటువంటి వివక్షత లేకుండా ప్రజలందరికీ పెద్ద ఎత్తున సూపర్ సిక్స్ పథకాలు అందుతున్నాయని కొనియాడారు. చంద్రన్న పాలనలో తామంతా సంతోషంగా జీవిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు.. అంతేకాకుండా ఆదోని నియోజకవర్గ లో కూడా గత 5 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చెందుతున్న విధానాన్ని, కూటమి ప్రభుత్వా మార్క్ అభివృద్ధి ప్రజలకు సుస్పష్టంగా తెలుస్తోందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప టిడిపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బసవరాజ్ ,కృష?మ్మ,భూపాల్ చౌదరి రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి , ఫకృద్దీన్, దిబ్బనకల్ సర్పంచ్ లక్ష్మన్న ఆరెకల్ రామకృష?,అన్వాల్ భాష,బాబు నాయుడు,బుద్ధారెడ్డి,రామచంద్ర, ఓలమన్న తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, క్లస్టర్ బూత్ యూనిట్ ఇన్చార్జిలు పార్టీలో అన్ని, అనుబంధ సంఘాల నేతలు, అభిమానులు దిబ్బనకల్ గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు..

## ఏపీ వ్యాప్తంగా ఇంటింటికీ ‘సుపరిపాలనలో తొలి అడుగు’ కార్యక్రమం ప్రారంభం

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ‘సుపరిపాలనలో తొలి అడుగు’ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని పండగ వాతావరణంలో ప్రారంభించింది. ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు నక్కా ఆనంద్ బాబు, పరిటాల సునీత, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటినీ సందర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న ‘సూపర్ 6’ హామీల పురోగతిని ప్రజలకు వివరిస్తున్నారు. సంక్షేమ పథకాల అమలు, కీలక ప్రాజెక్టుల వివరాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడమే కాకుండా, ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు కూడా స్వీకరిస్తున్నారు. ఈ సందరరేగా పలువురు ప్రజలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల అమలులో వివక్షను ఎదుర్కొన్నామని, కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో ‘సూపర్ 6’ పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా అందుతున్నాయని వారు హర్షం వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు.



ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పిస్తున్నారు. ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చే దిశగా ఈ కార్యక్రమం దోహదపడుతుందని కూటమి నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ విజయవాడ క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు జిల్లా బీజేపీ అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా బీజేపీ అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష? నిన్న వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని విజయవాడ క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి కర్నూలు జిల్లా అభివృద్ధి కొరకు మరియు కౌతాళం మండలం 100 పడకల ఆసుపత్రి గురించి విన్నవించడం జరిగింది. అలాగే కర్నూలు జిల్లాలోని పలు సమస్యలు గురించి చర్చించడం జరిగింది. వీటిపై మంత్రిగారు కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మరియు జిల్లా ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# భూముల బహిరంగ వేలం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 2** : దేవాలయ భూములకు సంబంధించి ఒక ఏడాది నిమిత్తం కౌలుకు వేసేందుకు గాను వేసుకునేందుకుగాను వేలం పాటలను నిర్వహిస్తున్నట్లు బండి ఆత్మకూరు దేవాదాయ శాఖ అధికారి నాగప్రసాద్ తెలిపారు. మండల పరిధిలో ఉన్న సంత జుటూరు లింగాపురం గ్రామాలలోని భూములకు గురువారం వేలం పాటలను నిర్వహిస్తున్నామని చెప్పారు. సంత జుటూరు గ్రామంలోని చెన్నకేశవాళానికి సంబంధించి 21.42 ఎకరాల భూమిని ఆంజనేయ స్వామికి సంబంధించి నాలుగు ఎకరాల 74 సెంట్ల భూమికి వేలంపాటలు నిర్వహిస్తామని అన్నారు లింగాపురం గ్రామంలోని ఆంజనేయ స్వామికి సంబంధించి మూడు ఎకరాల నాలుగు గంటలకు భూమికి వేలంపాటలు నిర్వహిస్తామని వేలం పాటలో పాల్గొనే వ్యక్తులు వేయి రూపాయల ధరావతు సొమ్ము చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని దేవాదాయ శాఖ అధికారి నాగప్రసాద్ సూచించారు.

# జులై ఐదున మండల సమావేశం



**దొర్నిపాడు జూలై 2 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడు ఎంపీడీవో కార్యాలయం నందు ఈనెల 5వ తేదీన మండల అధ్యక్షుడు గోపవరం అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు, ఈ సందరరేగా ఆమెమాట్లాడుతూ ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలన్నారు గ్రామాల్లో నెలకొన్నసమస్యలను సభ దృష్టికి తెచ్చి గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఆమె కోరారు, ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# పంట బీమా చేసుకోండి

## నంద్యాల డిఆర్సి ఏ డి ఏ




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 2 :** రైతులు పంట బీమా చేసుకోవాలని నంద్యాల డిఆర్సి ఏడిఏ చెన్నయ్య పేర్కొన్నారు. బుధవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు, నారాయణపురం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా డిఆర్సి ఏడీఏ మాట్లాడుతూ జూలై 1 నుండి 7వ తారీఖు వరకు పంట బీమావారంగా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వంటి పంటల భీమా పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించడం దీని లక్ష్యం అని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు తెగుళ్లు మరియు వ్యాధుల కారణంగా పంట నష్టాల నుండి రైతులకు ఆర్థిక రక్షణ కల్పించడం ఈ పథకాల యొక్క ముఖ్య ఉద్దేశమని ఏవో పవన్ కుమార్ తెలిపారు తక్కువ పెట్టుబడితో స్వల్ప కాలంలో మంచి నికర ఆదాయం ఇచ్చే మినుములు, పెసర వంటి అపరాలు ఆరుతడి పంటలుగా పిలుచుకునే ఈ పంటలు సాగు రైతులకు అన్ని విధాల మేలు చేసేదని అన్నారు. ఇతర సంప్రదాయ పంటలతో పోల్చుకుంటే ప్రాణాధారమైన నీరు ఎరువులు, పెట్టుబడి, సమయం అన్ని అపరాలకు తక్కువేనని ఏవో తెలిపారు. పోషక విలువలు అమూల్యం, మాంసకృత్తులు, కార్బోహైడ్రేట్లు ,ప్రోటీన్లు 20ఌ 25 శాతం సాధారణ ఆహార ధాన్యాల కన్నా ఎక్కువ కొలెస్ట్రాల్, గ్లైసిమిక్స్ ఇండెక్స్, తక్కువ అని అన్నారు. ఈ పంటలు భూమిని సారవంతం చేస్తాయని తక్కువ కాలపరిమితి కావడం వల్ల అంతర పంటలుగా పండించుకునే అవకాశాలు ఎక్కువ అని అన్నారు ఈ పంటల సాగుతో లభించే నత్రజని తర్వాతి పంటలకు ముఖ్య పోషకంగా ఉంటుందని అన్నారు సంప్రదాయ ఆహార ధాన్యాల పంటలతో పోల్చితే అపరాల పట్టాలకు నేడు ఎరువులు పెట్టుబడి సమయం అన్ని తక్కువేనని అన్నారు. ఎకరం వరి పండించే నీటితో నాలుగు ఎకరాల్లో పప్పు ధాన్యాల పంటలు పండించవచ్చని శాస్త్రీయంగా నిరూపితమైందని అన్నారు. వికసిత ఆంధ్రప్రదేశ్ 2047 లక్ష్యాలలో భాగంగా రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ నిక్కరాదాయం ఇచ్చే పంటల సాగును ప్రభుత్వం విచ్చరికంగా ప్రోత్సహిస్తుందని అన్నారు అలాగే ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో కూడా అపరాల సాగులో అధిక దిగులు సాధించవచ్చునని ఏవో పవన్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది పార్థసారథి, సింధు పలువురు రైతులు పాల్గొన్నారు.

## మృతుల సంఖ్యపై సిగాచి అధికారిక ప్రకటన

పాశమైలారంలోని తమ ప్లాంట్ లో జరిగిన ప్రమాదంలో 40 మంది కార్మికులు, సిబ్బంది చనిపోయారని సిగాచి కంపెనీ అధికారికంగా ప్రకటించింది. పేలుడు ఘటనలో 33 మంది గాయపడ్డారని, వారిని వివిధ ఆసుపత్రులలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొంది. బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని కంపెనీ ఈ ప్రకటనలో హామీ ఇచ్చింది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం చెల్లిస్తామని తెలిపింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ మేరకు సిగాచి కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఈ రోజు ఉదయం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ కి ఆయన లేఖ రాశారు.

# బొందలకుంట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమము.





## రైతులు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ఏడీ ఏ వి వెంకట సుబ్బయ్య.

**ముద్దనూరు మండలం పల్లె వెలుగు జూలై 2** బొందలకుంట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమము లో ఎడి ఏ వి వెంకట సుబ్బయ్య గారు పాల్గొన్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ సందఠరేగా ఎడిఏ మాట్లాడుతూ రైతులు విత్తనం సాగు చేసేటప్పుడు విత్తన శుద్ధి తప్పకుండా పాటించాలి అన్నారు.ప్రతి రైతు తప్పనిసరిగా సహజ సిద్ధ పద్దతులను అనుసరించి పంటలు సాగు చేయాలి అన్నారు.వ్యవసాయ పనిముట్లు కావలసిన రైతులు ఆర్ యస్ కె లో పేర్లు నమోదు చేసుకోవాలి అన్నారు. అన్నదాత సుఖీభవ డబ్బులు త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటక ృషా?రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు వ్యవసాయ శాఖ పథకాల గురించి అవగాహన పొంది లబ్ది పొందాలి అన్నారు.పక ృతి వ్యవసాయం గురించి రైతులకు వివరించి పద్దతులను ఆచరించాలి అన్నారు.పక ృతి వ్యవసాయ సిబ్బంది సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.తదుపరి ద్రవ జీవామ ృతం తయారు చేసే విధానాన్ని రైతులకు ప్రయోగాత్మకముగా చూపించారు.రైతులు వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ పొంది అనుమతి కలిగిన దుకాణాల్లో మాత్రమే ఎరువులు,విత్తనాలు,పురుగుమందులు కొనుగోలు చేసుకోవాలి అని తెలిపారు.అలాగే నగదు బిల్లు తప్పనిసరిగా పొందాలి అన్నారు.ప్రతి రైతు వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి కలిగిన వాటిని మాత్రమే రైతులు కొనుగోలు చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో పక ృతి వ్యవసాయ సిబ్బంది నూజహత్ ,ముని భూపాలుడు,శ్రీదేవి,శైలజ, రమణయ్య,జమున, పుష్పావతి ,గ్రామ రైతులు ,రవీంద్రారెడ్డి,సూర్య మునిరెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.

# ఉద్యానవనాల అభివృద్ధికి చర్యలు

### బుధవారపేట పార్కు ప్రారంభోత్సవంలో టీజీ భరత్





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలోని ఉద్యానవనాల అభివ ృద్ధికి ప్రత్యేక ద ృష్టికి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం 16వ వార్డు బుధవారపేటలోని శ్రీ దామోదరం సంజీవయ్య మైదానంలో నడకబాట, ఓపెన్ జిమ్, కిడ్స్ ప్లే ఎక్యూప్‌మెంట్స్, పచ్చదనం, సుందరీకరణ పనులను మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ప్రారంభించారు. ఈ మంత్రి మాట్లాడుతూ.. బుధవారపేట ప్రాంతంలో జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ సేద తీరేందుకు ఒక్క అహ్లాదకరమైన ప్రదేశం లేదని, దీనిని ద ృష్టిలో ఉంచుకుని చేపల గుంత మైదానంలో రూ.31.4 లక్షలు వెచ్చించి అభివ ృద్ధి చేశామన్నారు. నగర పరిధిలో అన్ని పార్కుల అభివ ృద్ధి క ృషి చేస్తామని, ప్రాధాన్యత క్రమంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యస్.శివమ్మ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్‌ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు.



## -ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే 80% హామీలను నేరవెర్చాం -మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి. జూలై 02 . పల్లె వెలుగు ):** సీఎం నారా చంద్రబాబునాయుడు మరియు విద్య మరియు ఐటీ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం నంద్యాల 24 వ వార్డు టిడిపి ఇంచార్జ్ సాయిరామ్ రాయల్ , జ్యోతి రాయల్ సాయిబాబా నగర్ నందు ఏర్పాటుచేసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివ ృద్ధి కార్యక్రమాలను వివరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ . ప్రతి ఇంటిలో ఉన్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని మై టిడిపి యాప్ లో స్వయంగా వారి సమస్యలను నమోదు చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ . తొలి అడుగులో భాగంగా వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ సందఠరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పేదరికానికి కూడా ముగింపు ఇచ్చేలా మద్దతు ధరలు, పంటబీమా, ఉచిత బోర్‌వెల్లు పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, మెరుగైన సేవలు విద్యార్థులకు తల్లికి వందనం , స్కూళ్ల ఆధునికీకరణ, మహిళలకు డ్వాక్రా బలోపేతం, ఉచిత రేషన్, మహిళా భద్రత, యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ అవకాశాలు, తాగునీటి పథకాలు, గ్రామీణ రహదారుల అభివ ృద్ధి, స్మార్ట్ గ్రామాల దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు . రానున్న ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని మరింతగా అభివ ృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందన్నారు . సంవత్సరాల కాలంలో నంద్యాలలో నియోజకవర్గంలో రోడ్లు , కాలువలు , మంచినీటి వసతి లాంటి చాలా అభివ ృద్ధి కార్యక్రమాలను చేశామన్నారు . రానున్న నాలుగు సంవత్సరాల్లో భారీగా నిధులు తెచ్చే విధంగా ప్రణాళికా బద్ధంగా పని చేస్తున్నామన్నారు . ఇది మొదటి అడుగు మాత్రమేనని రాబోయే నాలుగేళ్లు అభివ ృద్ధి పథంలో తిరుగులేని ప్రయాణం చేస్తామని తెలిపారు . ప్రతి సమస్యకు పరిష్కారమే లక్ష్యంగా ప్రతి ఇంటికీ అభివ ృద్ధే గమ్యంగా పని చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ శివశంకర్ యాదవ్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు , అజ్మీర్ , స్వామి నాయక్ , క ృపాకర్ , మంజుల సుబ్బరాయుడు , శ్రీదేవి , నాగార్జున , తోట చిన్న సుబ్బయ్య , జయ ప్రకాష్ , బ్యాంకు తిమ్మయ్య , జనార్ధన్ గౌడ్ , సుంకన్న , లాయర్ బాబు , కోమలి మధు , నాగరత్నమ్మ , విజయ గౌరీ , భారతి , జ్యోష్న ,రవికుమార్, బూతు ఇంచార్జ్ జాకీర్ హుస్సేన్, కరిష్మా భాను, క ృష?వేణి, జయలక్ష్మి, అరుణ్ రషీద్, పాములేటి, రాధిక, పయలాల మధు, ఆటో మా భాష, ఉప్పరి పేట మా భాష, షేక్ కరీ మొగల్ కమాన్ తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సై మహమ్మద్ రఫీని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



**రుద్రవరం. పల్లె వెలుగు :** రుద్రవరం మండల నూతన ఎస్సై మహమ్మద్ రఫీని జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం మండల జనసేన పార్టీ ఇంచార్జ్ నాగ లింగమయ్య గౌడ్, జనసేన పార్టీ నాయకులు చింతకుంట్ల నారాయణరెడ్డి, జనార్ధన్ కలిసి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సందఠరేగా మహమ్మద్ రఫీని శాలువా పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో పోలీస్ శాఖకు శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని ఈ సందఠరేగా ఎస్సైకి వారు హామీ ఇచ్చారు.

# హాఫ్ ఇయర్లీ నేర నివేదిక ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేసిన నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ .



## 2025 సంవత్సర కాలములో జరిగిన సంఘటనలు, చేపట్టిన వివిధ కార్యక్రమాలు, పోలీస్ వారు సాధించిన విజయాల గురించి వివరించిన జిల్లా ఎస్పీ కోర్ట్ ట్రైల్ మానిటరింగ్ వ్యవస్థను పటిష్ట పరిచి త్వరిత గతిన నిందితులకు జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకుంటున్నాం ఎస్పీ.

## నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించడానికి ఎల్లప్పుడు జిల్లా పోలీసు శాఖ ముందు ఉంటుంది. ఎస్పీ .

## జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారాలతో సమర్ధవంతంగా నేరాలను కట్టడి చేయగలిగాము ఎస్పీ .

**పల్లె వెలుగు నంద్యాల.** నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించడానికి ఎల్లప్పుడు జిల్లా పోలీసు శాఖ ముందు ఉంటుందని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ తెలిపారు. 02-07-2025 న నంద్యాల జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం సమావేశ హాలు నందు జిల్లా ఎస్పీ హాఫ్ ఇయర్లీ కి సంబందించిన నేర నివేదిక ప్రెస్ మీట్ ను నిర్వహించారు. 2024,2025 వ సంవత్సరాలలో జరిగిన నేరాలను ఒకదానితో ఒకటి పోల్చి, గతంతో పోలిస్తే ప్రస్తుతం కేసుల దర్యాప్తులో, నేర నియంత్రణలో, శాంతి భద్రతల పరిరక్షణలో ఎటువంటి పురోగతి సాధించాము అనే వాటిని అంకెలు, శాతాలతో సహా వివరించారు.

**హత్య నేరాలు:** 2024 సంవత్సరంలో 21 హత్య నేరాలు జరిగితే 2025 సంవత్సరంలో 11 హత్యలు జరిగాయి. దీనిని బట్టి చుస్తే 48% హత్య నేరాలు తగ్గాయి.

**ఉద్దేశపూర్వకంగా చేయని హత్యలు:** 2024 సంవత్సరంలో 06 నేరాలు జరిగినవి 2025 సంవత్సరంలో 03 నేరాలు మాత్రమే జరిగాయి. దీనిని బట్టి చుస్తే 50% హత్య నేరాలు తగ్గాయి.

**కిడ్నాప్ లు:** 2024 సంవత్సరంలో 13 కిడ్నాప్ లు జరిగితే 2025 సంవత్సరంలో 06 కిడ్నాప్ లు జరిగాయి. దీనిని బట్టి చుస్తే 24% కిడ్నాప్ లు తగ్గాయి.

**అత్యాచార ఘటనలు:** 2024 సంవత్సరంలో 23 అత్యాచార ఘటనలు చోటుచేసుకొనగా 2025 సంవత్సరంలో 14 అత్యాచార ఘటనలు జరిగాయి. దీనిని బట్టి చుస్తే 39% అత్యాచార ఘటనలు తగ్గాయి.

**తీవ్ర ఘాత నేరాలు:** 2024 సంవత్సరంలో 40 తీవ్ర ఘాత నేరాలు జరిగితే 2025 సంవత్సరంలో 27 తీవ్ర ఘాత నేరాలు జరిగాయి. దీనిని బట్టి చుస్తే 33 % నేరాలు తగ్గాయి.

**సాధారణ ఘాత నేరాలు**: 2024 సంవత్సరంలో 385 సాధారణ ఘాత నేరాలు జరిగితే 2025 సంవత్సరంలో 319 సాధారణ ఘాత నేరాలు జరిగాయి. దీనిని బట్టి చుస్తే 17 % నేరాలు తగ్గాయి.

**ప్రాపర్టీకి సంబందించిన నేరాలు:** డబ్బు కోసం హత్య చేసి కేసులు, దోపిడీ, బందిపోటు నేరాలు, రాత్రి సమయంలో జరిగిన దంగతనాలు పగలు సమయంలో జరిగిన దొంగతనాలు, సాధారణ దశగతనాల విషయంలో 2024 సంవత్సరంలో 179 నేరాలు జరిగితే 2025వ సంవత్సరంలో 154 నేరాలు జరిగాయి. పోలీస్ అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, రాత్రి, పగలు సమర్ధవంతంగా గస్తీలు నిర్వహించడం వలన 14% నేరాలు తగ్గాయి.

**ప్రాపర్టీ కి సంబందించిన నేరాల ఛేదనలో పురోగతి:** దొంగతనాలకి సంబందించిన కేసులలో 2024 వ సంవత్సరంలో 179 కేసులు నమోదు అవ్వగా వాటిలో 89 కేసులను చేదించడం జరిగింది.2025 వ సంవత్సరంలో154 కేసులు నమోదు అవ్వగ వాటిలో 96 కేసులను ఛేదించడం జరిగింది.గత సంవత్సరంతో పోలిస్తే 12% దొంగతనం కేసులు చేదన పెరిగింది అంతే కాకుండా చోరి పొత్తు రికవర్ కూడా 62% పెరిగింది. దీనికి ప్రధాన కారణం సర్కిల్ ల పరిధిలో ఏర్పాటు చేసిన క్రైమ్ పార్టీలు సమర్ధవంతంగా విధులు నిర్వహించడమే.

**మహిళల పట్ల జరిగిన నేరాలు:** 2024 సంవత్సరంలో 282 నేరాలు జరిగితే 2025 సంవత్సరంలో 243 నేరాలు జరిగాయి. క్షేత్ర స్థాయిలో తీసుకున్న అనేక ముందస్తు చర్యల వలన 14 % నేరాలు తగ్గాయి.

**పోక్సో కేసులు:** 2024 సంవత్సరంలో 31 నేరాలు జరిగితే 2025 వ సంవత్సరంలో 28 నేరాలు జరిగాయి. మహిళ పోలీసులతో పాఠశాలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం వలన పోక్సో కేసులు 09 % తగ్గాయి.

**ఎన్ డి పి ఎస్ కేసులు:** 2024 సంవత్సరంలో మొత్తం 17 కేసులు రిపోర్టు అవ్వగా అందులో 58 మందిని అరెస్ట్ చేసి 42.4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని 06 వాహనాలను సీజ్ చేయడం జరిగినది. అయితే నిఘా వ్యవస్థను మరింత ప్రటిష్ట పరిచిన జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ఉక్కుపాదంమోపి విస్త ృత తనిఖీలు నిర్వహించడంతో 2025 వ సంవత్సరంలో మొత్తం 09 కేసులు రిపోర్టు అవ్వగా అందులో 20 మంది నిందితులను అరెస్ట్ చేసి 15 కేజీల గంజాయిని, 03 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**రోడ్డు ప్రమాదాలు:** రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రత్యేక ద ృష్టి సారించిన జిల్లా ఎస్పీ నిత్యం రోడ్డు ప్రమాదాల గురించి సమీక్షిస్తూ పోలీస్ అధికారులు, సిబ్బంది బ్లాక్ స్పాట్స్, యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలలో విధులు నిర్వహిస్తూ వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పిస్తూ, ఒకసారి రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న ప్రదేశంలో మరోసారి అటువంటి ఘటనలు పునరావ ృతం కాకుండా వాహన వేగాలను నియంత్రించడానికి రేడియం స్టిక్కర్ అతికించిన బారికేడ్స్ లను ఏర్పాటు చెయ్యడం, సిగ్నల్స్ బోర్డ్ లను ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్లు వేయించడం వంటి అనేక రకాలైన ముందస్తు చర్యలు తీసుకొవడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు విస్త ృత చర్యలు తీసుకోవడం జరిగింది.

**డ్రంక్ అండ్ డ్రైవ్:** 2024 సంవత్సరంలో 1414 కేసులు నమోదు చేయగా 2025 సంవత్సరంలో 4330 కేసులు నమోదు చేసినారు.206% ఎక్కువగా కేసులు నమోదు చేసినారు.

**లోక్ అదాలత్ లో కేసుల పరిస్కారం:** 2025 సంవత్సరంలో 3696 కేసులను రాజీ మార్గం ద్వారా పోలీసు అదికారులు ఇరువైపుల కక్షిదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించడం జరిగింది.

**శక్తి ఎస్ ఓ ఎస్ యాప్:** మహిళల భద్రత కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దిశ యాప్ వినియోగం, డౌన్లోడ్ లో నంద్యాల జిల్లా 2025 లో ఇప్పటివరకు 36,557 యాప్ లను అనేక స్పెషల్ డ్రైవ్ ల ద్వారా పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసుల సహకారంతో ప్రజల సెల్ ఫోన్ లలో నిక్షిప్తం చెయ్యడం జరిగింది.అంతేకాక స్కూల్,కాలేజీ ,పబ్లిక్ ప్రదేశాలలో 1076 అవగాహన కార్యక్రమాలను చెయ్యడం జరిగింది.

**సైబర్ క్రైమ్ కేసులు.** జిల్లా వ్యాప్తంగా 2025 సంవత్సరంలో 10 కేసులలో 1,79,78,774/- రూపాయలు సైబర్ నేరగాళ్ళు ప్రజల సొమ్మును దోచుకోవడం జరిగింది.ఇందులో 07 కేసులలో 35,37,788/-రూపాయల ప్రజల సొమ్మును ఫ్రీజ్ చెయ్యడం జరిగింది.02 కేసులలో 15,15,300/- రూపాయలను ప్రజల ఖాతాలోకి జమ చెయ్యడం జరిగింది.

**పి జి ఆర్ ఎస్.** 2025 సంవత్సరంలో పోలీసు "ప్రజా సమస్యల పరిస్కార వేదికకు" ప్రజలనుండి 1887 ఫిర్యాదులు రాగా వాటిలో 1686 ఫిర్యాదులను పరిస్కరించడం జరిగింది.

**డ్రోన్ ల బ ృందాల ఎనోర్స్మెంట్.** 2025 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కేమరాలను ఉపయోగించి భహిరంగంగా మద్యం సేవించుచున్న వారిని కనిపెట్టి వారిపై 409 కేసులలో 420 మందిని అరెస్ట్ చేసి కోర్టునందు హాజరుపరచడం జరిగింది.అంతేకాక గ్రామ /పట్టణ శివారుప్రాంతాలలో పేకాట స్థావరాలను కనుగొని జూదం అడుచున్న వారిపై 04 కేసులు నమోదు చెయ్యడంతో పాటు 35 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 94,990/- రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది.

## శ్రీ కాత్యాయని మెడికల్స్ సర్జికల్స్ ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మారుతి కుమార్ సహకారంతో పెద్దకోటల గ్రామానికి చెందిన చిన్నారి వైష?వికి వీల్ చైర్ పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల గాంధీచౌక్ వద్ద బుధవారం శ్రీ కాత్యాయని మెడికల్స్ మరియు సర్జికల్స్ అధునాతన షాపును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించినట్లు కాత్యాని మెడికల్స్ అధినేత/ సెవెన్ హిల్స్ హాస్పిటల్ చైర్మన్ రెంటాల మారుతి కుమార్ తెలిపారు.

ఈ సందరరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మారుతీ కుమార్ కష్టపడే మనస్తత్వమే వారిని ఈ స్థాయికి తెచ్చిందని తెలిపారు. అతి తక్కువ ధరకే మన్నికైన, నాణ్యమైన మందులను అందుబాటులోకి తెచ్చామని ప్రజలందరూ షాపును తప్పకుండా సందర్శించాలన్నారు. షాపు ప్రారంభోత్సవం సందరరేగా పెద్దకోటల గ్రామానికి చెందిన వైష?వి అనే చిన్నారికి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ అయిన మారుతి కుమార్ విరాళంగా అందజేసిన వీల్ చైర్ ను మంత్రిగారు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందరరేగా రెంటాల మారుతి కుమార్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోనే ఇది అతి పెద్ద ఫార్మసీ స్టోర్ అని మెడికలు మరియు సర్జికల్ హెూల్ సేల్ మరియు రిటైల్ లో ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు భూమా బ్రహ్మానందరెడ్డి , తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి పట్టణ అధ్యక్షుడు ఖలీల్, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల , కోశాధికారి నాగేశ్వరావు, కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష, జనసేన నాయకులు సుధా మోహన్ రెడ్డి పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలి

### డి ఎస్ ఎఫ్ పిడిఎస్ఓ విద్యార్థి సంఘాలు డిమాండ్.



ఆదోని పల్లె వెలుగు జూలై 2 ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్, పిడిఎస్ఓ రాష్ట్ర నాయకుడు తిరుమలేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. కొన్ని పాఠశాల యాజమాన్యలు స్కూల్ ఫీజు, యూనిఫామ్ ఫీజు బస్సు ఫీజు, ట్యూషన్ ఫీజు, డిపాజిట్ ఫీజ్, అని, ఇలా రకరకాల పేర్లతో తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఇంత చేస్తున్నా కూడా విద్యాశాఖ అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించాలని, డి.ఎస్.ఎఫ్ పి.డి.ఎస్.ఓ విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధమవుతామని ప్రభుత్వ విద్యాశాఖ అధికారులకు హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్, పిడిఎస్ఓ నాయకులు నవీన్ రాజ్, కుమార్ కిరణ్ పాల్గొనడం జరిగింది.

# సుపరిపాలనలో-తొలి అడుగు





**దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దడమే చంద్రబాబు నాయుడు ధ్యేయం. దిబ్బనకల్ గ్రామం నుండి కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు.**

ఆదోని పల్లె వెలుగు జూలై 2 ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు ఆదోని నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే టిడిపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని దిబ్బనకల్ గ్రామము నందు ప్రారంభించారు. ఈ సందరరేగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి-సంక్షేమంపై సుపరిపాలన గురించి కరపత్రాలు పంచుతూ, ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. స్థానిక ప్రజలు సైతం గత వైసిపి జగన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాల అమలులో వివక్షతకు గురైయ్యామని, కానీ చంద్రబాబు నాయుడు పాలనలో సంక్షేమ పథకాలు ఎటువంటి వివక్షత లేకుండా ప్రజలందరికీ పెద్ద ఎత్తున సూపర్ సిక్స్ పథకాలు అందుతున్నాయని కొనియాడారు. చంద్రన్న పాలనలో తామంతా సంతోషంగా జీవిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆదోని నియోజకవర్గ లో కూడా గత 5 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చెందుతున్న విధానాన్ని, కూటమి ప్రభుత్వ మార్క్ అభివృద్ధి ప్రజలకు సుస్పష్టంగా తెలుస్తోందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప టిడిపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి,టిడిపి మండల అధ్యక్షుడు బసవరాజ్ గుడిసె కృష?మ్మ,భూపాల్ చౌదరి, రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి,ఫకృద్దీన్, దిబ్బనకల్ సర్పంచ్ లక్ష్మన్న ఆరెకల్ రామకృష?, హానవాళ్లు మహబూబ్ బాషా, బాబునాయుడు,బుద్ధారెడ్డి,రామచంద్ర, సౌదీ రావూఫ్,ఓలమన్న తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, క్లస్టర్ బూత్ యూనిట్ ఇన్చార్జిలు పార్టీలో అన్ని, అనుబంధ సంఘాల నేతలు, అభిమానులు దిబ్బనకల్ గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గాడ్స్ కు ఎం ఓ యు ప్రకారం ఇవ్వాలి, సీఐటీయూ.




పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రి మరియు మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గాడ్ కు ఎం ఓ యు ప్రకారం వేతనం నెలకు 18,500 ఇవ్వాలని, అలాగే పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ ఈరోజు నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న , బాల వేంకట్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే ఎం డి గౌస్ జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు బి రామరాజు పాల్గొన్నారు . ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కు ఎంఓయూ లో పొందుపరిచిన వేతనం 18,500 ఇవ్వాలని వారికి క్యాజువల్ లీవులు ఇవ్వాలని, ఆరునెలకోసారి యూనిఫామ్ ఇవ్వాలని అలాగే సెక్యూరిటీ గార్డు ఎస్ ఓ అయినా కేజే రెడ్డి కార్మికులపై వేధింపులు గురి చేస్తున్నాడు. ఈ వేధింపులు వెంటనే ఆపాలని మహిళలను ఉదయం 6 గంటలకే డ్యూటీ కి రావాలని చెప్తున్నాడు. అలాగే ఈవినింగ్ డ్యూటీ వాళ్లను 10 గంటల వరకు ఉండాలని కార్మికులను వేధిస్తున్నాడు. కాబట్టి మామూలు రోజు డ్యూటీ ప్రకారమే ఉదయం 7 గంటలకు డ్యూటీ కి ఎక్కుతారని వారు అన్నారు. మహిళలు ఆరు గంటలకే డ్యూటీ కి రావాలంటే చాలా ఇబ్బందులు కలుగుతాయని, దూరప్రాంతాల నుంచి వచ్చే మహిళలు ఆరు గంటలకు డ్యూటీకి రావాలంటే వారిని ఉద్యోగాల్లో నుంచి మానుకోండి అని దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. అలాగే ఎంఓయూ లో పొందుపరిచిన బెనిఫిట్స్ అన్ని సెక్యూరిటీ గార్డ్స్ కు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చెన్నయ్య, నాగన్న, రమణ,సుబ్బారాయుడు, లక్ష్మి, హైమావతి, లోకేష్, పెద్దన్న, శ్రీను,తో పాటు సెక్యూరిటీ గార్డ్స్ అందరూ పాల్గొన్నారు.

## సిఅర్ పి భవానిపై దాడి చేసిన సిఓ లక్ష్మికుమారిపై విధులను బహిష్కరిస్తున్నాం

**సిఆర్పీ(సిఐటియు) ల డిమాండ్. సిఆర్పి లతో అదనపు పనులు చేయించరాదు.పని భారం తగ్గించాలి. అధికారుల, రాజకీయ వేధింపులు ఆపాలి:- సీఐటీయూ డిమాండ్.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్. సిఆర్పి భవాని పైన దురుసుగా ప్రవర్తించి ఇబ్బందులకు గురిచేసిన, ఆర్ పి షేక్ రహమతు బీ ను 30 వేలు ఇవ్వాలని లేకుంటే విధులనుంచి తొలగిస్తానని బెదిరించిన సి.ఓ. లక్ష్మి కుమారి పై చర్యలు తీసుకోవాలని, సి అర్ పి ల పై పెరిగిన పని భారాన్ని తగ్గించాలని అదనపు పనులు చేయించరాదని అధికారుల,రాజకీయ వేధింపులను ఆపాలని కోరుతూ ఏ.పీ. మెప్మా ఆర్పి ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో మెప్మా కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, యూనియన్ అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి హైమావతి లతోపాటు సిఆర్పీలు ప్రసన్న కుమారి, సులోచన, సత్యవతి, సువర?, మాధవి, జ్యోతి, అరుణ,పుష్పలత, రహమత్ బి,భవాని, అనిత, మహేశ్వరి తో పాటు 80 మంది సిఆర్పిలు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్ యూనియన్ అధ్యక్షురాలు సుజాత లు మాట్లాడుతూ 15వ వార్డులో విధులు నిర్వహిస్తున్న ఆర్పి షేక్ రహమత్ బీ ని సి. ఓ.లక్ష్మి కుమారి 30వేల రూపాయలు ఇవ్వాలని ఇవ్వకుంటే సిఆర్పి గా నిన్ను తొలగిస్తానని, ఎంత పని చేసినా 0% చూపిస్తానని, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో, ఎవరు ఏమి చేయలేరు. నీ శాలరీ కూడా రాకుండా నేను ఆపుతాను అని సి.ఓ లక్ష్మీ కుమారి బెదిరించడం జరిగింది. ఆ తర్వాత ఈ విషయమై ఆర్పి లలో చర్చ జరుగుతుండగా 28వ వార్డులో విధులు నిర్వహిస్తున్న భవాని అందరికీ తెలియజేసిందని, మాట్లాడిందని ఆఫీసు దగ్గరికి వచ్చిన సందరరేలో గొంతు పట్టుకుని మెడకు చున్నిని చుట్టి లాగి చెప్పలేని పదజాలంతో తిడుతూ వెంట్రుకలు పట్టుకుని చెంప మీద కొట్టడం జరిగిందని తెలిపారు. ఆ తర్వాత చేతివేలు ను విరవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని తెలిపారు. ఈ ఘటనల వలన ఆర్పీలలో భయం నెలకొంది. కావున ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే వెంటనే సి.ఓ లక్ష్మీకుమారిపై చర్యలు తీసుకోవాలని వెంటనే సీఆర్పీలలో ఉన్న భయాన్ని పోగొట్టేలా చూడాలని కోరారు.

## గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి..

### మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని.




మహానంది, పల్లె వెలుగు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల మండల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి,గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామపంచాయతీ పరిధి పరిధిలోని విద్యుత్ దీపాలు పగటి పూట వెలగకుండా చూసుకోవాలన్నారు. అలాగే మంచినీటి ట్యాంకు వచ్చే నీరు వృథా కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు,గ్రామాల్లో దోమల బెడద ఎక్కువైందని, నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసి కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ వెంకట రెడ్డి, డిఆర్ఓ హైమావతి,ఆర్ ఐ సుబ్బారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత,ఈఓఆర్డి నాగేంద్రుడు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ పీ ఎస్ ఎస్ డి సి న్యాక్ సెంటర్ ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సుకు అడ్మిషన్లు ప్రారంభం

**ఆదోని న్యాక్ సెంటర్ ఇంచార్జ్ కె. వీరేష్.**

**టైలరింగ్ కోర్సు పై ఆసక్తి కలిగిన అభ్యర్థులు న్యాక్ శిక్షణ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.**

**30 మందికి అభ్యర్థులకు మాత్రమే అడ్మిషన్లు కలవు తమ పేర్లను నమోదు చేసుకోవాలి.**




ఆదోని పల్లె వెలుగు జూలై 2 ఆదోని పట్టణంలోని స్థానిక న్యాక్ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఇంచార్జ్ కె వీరేష్ మాట్లాడుతూ టైలరింగ్ కోర్సు పై ఆసక్తి కలిగిన అభ్యర్థులు త్వరగా అడ్మిషన్లు నమోదు చేసుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే న్యాక్ శిక్షణ కేంద్రంలో మహిళలకు కుట్టు మిషన్ కోర్స్ పై ఆసక్తి కలిగిన 30 మందికి మాత్రమే అభ్యర్థులకు అడ్మిషన్లు కలవు త్వరగా ఆదోని న్యాక్ శిక్షణ కేంద్రంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సంతోష్ కుమార్ అసిస్టెంట్ డైరెక్టర్ మరియు న్యాక్ శిక్షణ కేంద్రం ఇన్చార్జ్ ఇంచార్జ్ కే. వీరేష్ తెలిపారు. శిక్షణ కేంద్రంలో 90 రోజులు శిక్షణ కాలంలో ప్రాక్టికల్స్ థియరీ కమ్యూనికేషన్స్ స్కిల్స్ తో పాటు సర్టిఫికెట్ అందజేయబడును. టైలరింగ్ కోర్సుపై ఆసక్తి కలిగిన నిరుద్యోగ మహిళ అభ్యర్థులు సంప్రదించవలసిన చిరునామా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆర్ట్స్ కాలేజీ రోడ్ ఎం పి యు పి స్కూల్ 2వ బ్లాక్ టీచర్స్ కాలనీ ఆదోని మరింత సమాచారం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు వీరేష్ 9397031486, రాజశేఖర్ 98858 51817, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ రాజశేఖర్ 9177413642. నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## చంద్రబాబు, రేవంత్ మధ్య చీకటి ఒప్పందం ఉంది: హరీశ్ రావు

ఏపీ సీఎం చంద్రబాబు కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'బ్యాగ్ మ్యాన్'గా మారి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రాష్ట్ర హక్కులు, ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుంటే, రేవంత్ రెడ్డి మాత్రం కేవలం తన రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగతి భవన్లో నీటిపారుదల శాఖపై ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్పై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ ప్రజెంటేషన్ చూస్తే హైదరాబాద్లో కాకుండా అమరావతిలో ఇచ్చినట్లుందని, దాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే తయారు చేసిందనే అనుమానం కలుగుతోందని ఆయన ఎద్దేవా చేశారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ సీఎం ఎలా ముందుకు తీసుకెళ్తున్నారో, ఎలాంటి వ్యాఖ్యలు చేశారో ఆ ప్రజెంటేషన్లో ఉద్దేశపూర్వకంగానే చూపించలేదని ఆరోపించారు.

# ప్రజా పక్షం కూటమి పాలన



**ఇచ్చిన హామీలు నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ తొలిరోజు సుపరిపాలనలో తొలిఅడుగు లో ఇంటింటి పర్యటన**

ప్రొద్దుటూరు. జూలై 02 . పల్లె వెలుగు :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలన ప్రజాపక్షం గా సాగుతున్నదని మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ అన్నారు.బుధవారం ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డు బొల్లవరం లో "సుపరిపాలనలో తొలి అడుగు" ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా కూటమి ప్రభుత్వ పరిపాలన ఎలా ఉంది మీ సమస్యలు ఏమన్నా ఉన్నాయా అని నేరుగా ప్రజల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి,పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఈ వి సుధాకర్ రెడ్డి,వార్డు బూత్ ఇంచార్జీలుతో కలిసి ఇంటింటి పర్యటన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదల పక్షాన నిలిచిన ఏకైక పార్టీ కూటమి ప్రభుత్వమని అన్నారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.అరాచక వైసిపి పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అదోగతి పాలయిందని అన్నారు. పేదల సంక్షేమం పట్ల, అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రతినెల ఒకటో తేదీ దాటకుండా,



అవసరమైతే ఒకరోజు ముందుగానే అర్హులందరికీ ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో ఆర్థిక స్థితి అంధకారంలోకి వెళ్లిందని, ఆ పరిస్థితులను అధిగమించి సుపరిపాలన చంద్రబాబు నేత్రుత్వం లో కూటమి ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు.ఎన్నికల హామీలో భాగంగా పింఛన్లను పెంచి కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. దేశ చరిత్రలో అత్యధికంగా పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఆంధ్ర కావడం గర్వకారణమన్నారు. సుమారు 64 లక్షల మంది అర్హులకు ఏడాదికి 34 వేల కోట్లు పింఛన్లు రూపంలో పంపిణీ చేస్తున్నామన్నారు.

## మొహరం పండుగకు ముస్తాబైన పీర్లు..



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మౌలాలి స్వామి, లాల్ స్వామి, దస్తగిరి స్వామి, మెట్ట యందు మౌలాలి స్వామి పీర్లను మఖానాల్లో కొలువు తీర్చి ప్రత్యేక పతేహాలు నిర్వహించారు. బుధవారం ముజావర్లు, కమిటీ సభ్యులు మాట్లాడారు..ఈనెల 4న చిన్న సరిగెత్తు,5న మధ్య సరిగెత్తు,6 న పెద్ద సరిగెత్తు,7న ఏటికి వెళ్లే కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు కులమతాలకు అతీతంగా మోహరం వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు.ఇప్పటికే గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. అగ్నిగుండాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

## మొహరం పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి.. ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి..



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గ్రామాల్లోని ప్రజలందరూ మొహరం పండుగ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మహానంది ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పండుగను అందరూ కలిసి ఐక్యమత్యంతో జరుపుకోవాలన్నారు.ఎవరైనా గ్రామాల్లో అల్లర్లకు సృష్టిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. చిన్న చిన్న గొడవలకు పోయి మీ జీవితాలు,భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు.వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు. ప్రజలందరూ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

## వెన్నెముక సమస్యతో బాధపడుతున్న వ్యక్తికి 15,000 పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం మండలం డి. కొట్టాల గ్రామం వెన్నెముక సమస్యతో బాధపడుతూ, నడవలేని స్థితిలో వీల్‌చైర్‌కే పరిమితమైన గుర్రాల నాగరాజు (35) తన కుటుంబ పోషణ కోసం పడుతున్న అవస్థలను తెలియజేస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ప్రస్తుతం నెలకు రూ. 6,000 పెన్షన్ మాత్రమే వస్తుండగా, దీనిని రూ. 15,000కు పెంచి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం, 2014లో ఆయన వెన్నెముకకు ఇనొక్షన్ సోకి టీబీ అటాక్ అయింది. దీనివల్ల %఑9, ఑10, ఑%11 వెన్నుపూసలు దెబ్బతిని, కాళ్లు చచ్చుబడిపోయాయి. కర్నూలులోని ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్నప్పటికీ, ఆయన నడవలేని స్థితిలోనే ఉన్నారు. తన పరిస్థితిని వివరిస్తూ, 2019 నుండి తనకు రూ. 6,000 పెన్షన్ వస్తుందని, సదరన్ క్యాంపులో మొదట 73% అంగవైకల్యం ఉన్నట్లు ధ్రువీకరించారని తెలిపారు. అయితే, ఇటీవలి సదరన్ క్యాంపులో మాత్రం 63% మాత్రమే చూపించారని, దీనిపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ఒకచోట 73% ఇచ్చి, ఇంకోచోట 63% ఇస్తే నా పరిస్థితి ఏంటి?" అని ప్రశ్నించారు. నాగరాజుకు ఇద్దరు ఆడపిల్లలు, భార్య ఉన్నారు. పూర్తిస్థాయిలో నడవలేకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని, తన ఆసుపత్రి ఖర్చులు, మెయింటెనెన్స్ ఖర్చులు కూడా అధికంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాత్రూమ్, టాయిలెట్‌కు వెళ్లడం కూడా ఎంతో ఇబ్బందికరంగా మారిందని ఆయన తన దుస్థితిని వివరించారు. "నా లాంటి వెన్నెముక సమస్య ఉన్నవారు రూ. 15,000 పెన్షన్ తీసుకుంటున్నారు. నాకు కూడా శాశ్వత ప్రాతిపదికన రూ. 15,000 పెన్షన్ మంజూరు చేసి, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరుకుంటున్నాను. ఇది నా విన్నపం," అని నాగరాజు కన్నీళ్లతో అభ్యర్థించారు. అధికారులు స్పందించి, గుర్రాల నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.



## ఎస్సై మహమ్మద్ రఫీని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు....



రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం మండల నూతన ఎస్సై మహమ్మద్ రఫీని టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం బి నాగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు సాగునీటి సంఘం అధ్యక్షులు ఎల్ చిన్న నరసింహులు, లింగాపురం ప్రసాద్, లింగాపురం నరేంద్ర తదితరులు కలిసి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మహమ్మద్ రఫీని శాలువా పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో పోలీస్ శాఖకు శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎస్సైకి వారు హామీ ఇచ్చారు.

## విత్తన శుద్ధితో తెగుళ్లను నివారించుకోవచ్చు.... వ్యవసాయ అధికారి సుమతి.





రుద్రవరం. పల్లె వెలుగు : విత్తన శుద్ధి చేయడం ద్వారా తెగుళ్లను నివారించుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. బుధవారం రుద్రవరం మండలంలో బి.నాగిరెడ్డిపల్లి, కొండమాయపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి జి సుమతి వెటర్నరీ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ బోరు బావల కింద వరి నారుమడి సాగు చేస్తున్న రైతులు సూడోమోనాస్ కేజీ విత్తనానికి 8 గ్రాములు కలిపి విత్తన శుద్ధి చేసుకోవడం వలన నారుమడిలో వచ్చే తెగుళ్లను నివారించుకోవచ్చు అని తెలిపారు. విత్తనాలు కొనుగోలుచేసే ప్రతి రైతు రసీదులు తీసుకుని వాటిని పంట కాలం అయిపోయేంత వరకు భద్రంగా దాచిపెట్టుకోవాలని తెలిపారు. సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి తక్కువ పెట్టుబడితో అదిక దిగుబడులు సాధించాలని తెలిపారు. వెటర్నరీ డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ పశువులలో చూడి,పాడి పశువులకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే లేగ దూడల సంరక్షణ,సకాలంలో టీకాలు వేయించుకోవాలని అదేవిధంగా సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పాడి రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలోవ్యవసాయ అసిస్టెంట్ గ్లోరీ, అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్లు రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తొలి ఏడాది పాలన అద్భుతం.. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం.

**టీడీపీ నేత నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి..**



మహానంది, పల్లె వెలుగు కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలన అద్భుతం అని,ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పనిచేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలన అద్భుతమని అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా, ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేయడం జరిగిందని,ప్రజా సమస్యలను కూడా తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు నరాల జయ చంద్రారెడ్డి పెరుమాళ్ళ వెంకటాద్రి, కె ఎస్ ఎస్ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 148 మంది మహిళలకు 23లక్షల 80వేల రుణాలు పంపిణీ



**-మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తే సమాజం ప్రగతిని సాధిస్తుంది -శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి**

నంద్యాల (ప్రతినిధి. జూలై 02 . పల్లె వెలుగు ):మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తే కుటుంబం తద్వారా సమాజం ప్రగతిని సాధిస్తుందని శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని శిల్పా సేవాసమితి కార్యాలయ ఆవరణంలో 148 మంది మహిళలకు 23లక్షల 80వేల రూపాయల విలువగల రుణాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో శిల్పా మహిళా బ్యాంక్ డైరెక్టర్ పూరి?మ, మేనేజర్ వాలీల, శిల్పా సేవ సమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగినిరవిసింగారెడ్డి మాట్లాడుతూ నంద్యాల ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావించి గత 15 సంవత్సరాల నుండి శిల్పా సేవాసమితి ద్వారా అనేక కార్యక్రమాలను నిర్వహ్హిస్తూగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజకీయంగా మూడు సార్లు ఓటమిని చవిచూసినా సేవాకార్యక్రమాల నిర్వహణలో ఎక్కడా ఒక్క అడుగు కూడా వెనుకకు వేయకుండా ప్రజలకు సేవలందిస్తున్నామని



తెలిపారు. కేవలం మంచి చేయడమే శిల్పా కుటుంబానికి తెలుసని, నంద్యాల ప్రజల అభివృద్ధి కోసం తమ సేవలను కొనసాగిస్తున్నామన్నారు.రుణాలు తీసుకున్న మహిళలు సకాలంలో రుణాలను చెల్లించి మరికొందరికి సహకారంగా ఉండాలని కోరారు. ప్రజలకు ఇప్పుడే కాని వారి నుండి ఎటువంటివి ఆశించలేదన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సేవా కార్యక్రమాలను చేపడతామని అన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి అనుమానస్పద మృతి.

**బండరాళ్లతో కొట్టి చంపినట్లు అన్నవాళ్ళు.**

యర్రగుంట్ల పల్లె వెలుగు జూలై 2 యర్రగుంట్ల మార్కెట్ యార్డ్ లో గోడౌన్ వెనుక వైపు గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి. మృతుడు నైట్ ప్యాంటు గ్రే కలర్ లైన్ షర్ట్ తో కలదు. సంఘటన స్థలకి చేరుకొని విచారిస్తున్న పోలీసులు. బండరాళ్లతో కొట్టి చంపినట్లు గా అనుమానిస్తున్న పోలీసులు.



## ప్రభుత్వ ఉద్యోగి కి పదవి విరమణ తప్పని సరి

కడప ఇంచార్జ్ పల్లె వెలుగు జూలై 2 ప్రభుత్వ శాఖ లో ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరు పదవి విరమణ చేయవలసినదే అని అయితే తమ సర్వీస్ లో కలకాలం నిలిచిపోయే పనులు చేసి పోవాలని అప్పుడే ఉద్యోగి కి సార్థకత అని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ మల్లికార్జున ప్రసాద్ అన్నారు. మైదుకూరు మాధవరాయ స్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా పని చేస్తూ జూన్ 30వ తేదీన రిటైర్ మెంట్ అయిన మిదుతూరు వెంకట సుబ్రహ్మణ్య ప్రసాద రావు కు జరిగిన పదవి విరమణ సన్మాన సభ బుధవారం అసిస్టెంట్ కమీషనర్ కార్యాలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒత్తిడి లో సమర్ధవంతం గా పని చేసి దేవాదాయ శాఖ కు 100కోట్ల విలువ చేసే భూములు ను కాపాడిన అధికారి ప్రసాదరావు ప్రశంస నీయుడని అన్నారు. దేవాదాయ శాఖ లో ఆక్రమణలో భూముల విషయం లో ప్రతి ఒక్క అధికారి చిత్త శుద్ది తో పని చేయాలని కోరారు. కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ప్రసాదరావు మాట్లాడుతూ ఉద్యోగి తమ సర్వీస్ లో చిరస్థాయిగా నిలబడే పనులు చేస్తేనే అతని జీవితానికి సార్థకత అని ప్రసాదరావు ఆ విషయం లో విజయం సాధించడం అభినంద నీయమని పేర్కొన్నారు.పలువురు దేవాదాయ శాఖ అధికారులు ప్రసాదరావు చేసిన సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులు సుధాకర్ బాబు. సుజాత సునీత పద్మప్రియ రవీంద్రనాథ్ శ్రీనివాసరావుతో పాటు ప్రసాదరావు కుమార్తె శ్రావణి అల్లుడు పవన్ కుమార్ లు ప్రసాదరావు కుటుంబ బాధ్యతలు ను కొనియాడారు. పదవి విరమణ చేస్తున్న ప్రసాదరావు తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలియ చేస్తూ అధికారులు చెప్పింది చేశానని అన్నారు. 20సంవత్సరాలు గండి క్షేత్రం లో పని చేసినా ఆ



తర్వాత ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా ప్రమోషన్ వచ్చిందని తన 28సంవత్సరాల సర్వీస్ లో అధికారుల సహకారం మరువ లేనిదని అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ప్రసాదరావు ను సిబ్బంది కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# సాగునీటి విడుదల కోసం గళమెత్తిన అన్నదాతలు





## -రాయలసీమ పట్ల ప్రభుత్వ వివక్షతను ఎండగట్టిన ప్రజాసంఘాలు

**కర్నూలు. జూలై 02 . పల్లె వెలుగు** ప్రక ృతి కనికరించి తుంగభద్ర డ్యాం కు, శ్రీశైలం ప్రాజెక్టుకు జూన్ నెలలోనే వరదలు వచ్చినా తుంగభద్ర డ్యామ్ నుండి ఎల్ఎల్సి, హెచ్ఎల్సి ఆయకట్టుకు లేదా శ్రీశైలం రిజర్వాయర్ వెనక జలాల నుండి రాయలసీమ ప్రాజెక్టులకు నీళ్ళు విడుదల చేయకుండా రాయలసీమ పట్ల వివక్షతతో పాలకులు వ్యవహరించడం విడనాడాలనీ, తక్షణమే రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కర్నూలు జలవనరుల శాఖ ఛీఫ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద బుధవారం రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో రాయలసీమ ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాయి.ఈ సంవత్సరం మే నెలలోనే వర్షాలు రావడంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో లక్షలాది ఎకరాలలో రైతులు పంటలు సాగు చేయడం జరిగిందనీ.. అయితే తీవ్ర వర్షాభావాల వల్ల వేసిన పైర్లు ఎండిపోతున్న నేపథ్యంలో ఎల్ఎల్సి, హెచ్ఎల్ లకు, పోతిరెడ్డిపాడు నుంచి నీటిని విడుదల చేసి పంటలను కాపాడమని ప్రభుత్వానికి లేఖ పంపినా నేటి వరకు ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ నేడు ధర్నా నిర్వహిస్తున్నామని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రకటించారు.తుంగభద్ర డ్యాం గేట్లను తక్షణమే మార్చాలని గత సంవత్సరమే సాగునీటి రంగ నిపుణులు ప్రభుత్వానికి నివేదించినప్పటికీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తుంగభద్ర డ్యామ్ లో 80 టీఎంసీలకు అదనంగా వచ్చే నీటినంతా నదిలోకి విడుదల చేయవలసిన పరిస్థితి నేడు ఏర్పడిందనీ... అయితే తుంగభద్ర డ్యామ్ లోకి వచ్చిన నీటిని నదిలోకి విడుదల చేయడానికి సిద్ధమైన పాలకులు ఎల్ఎల్సీ ఆయికట్టు హెచ్.ఎల్.సి ఆయకట్టుకు నీరు విడుదల పట్ల నిర్లక్ష్యంగా చూపడాన్ని ధర్నా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రజాస్వామ్య హక్కుల వేదిక నాయకులు బస్తిపాడు రామక ృషా?రెడ్డి తీవ్రంగా నిరసించారు. అదేవిధంగా శ్రీశైలం రిజర్వాయర్లో 22వ తేదీ నాటికే 854 అడుగుల్లో 90 టీఎంసీల నీరు చేరినప్పటికీ పోతిరెడ్డిపాడు నుండి తెలుగుగంగ, ఎస్ఆర్బిసికి, కేసి కెనాల్ కు నీటిని విడుదల విడుదల చేయకుండా, వేసిన పంటలు ఎండుతుంటే వాటిని కాపాడకుండా ఎందుకు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని కేసీ కెనాల్ పరిరక్షణ సమితి నాయకులు బెక్కం రామసుబ్బారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శ్రీశైలం రిజర్వాయర్ లో వరద ఉన్న 30 రోజుల్లో నీటిని రాయలసీమ ప్రాజెక్టులకు తరలించకపోతే క ృషా? జలాలంతా సముద్రం పాలవుతున్న విషయం అందరికీ తెలిసిందే అయినా, పాలకులు క ృషా? జలాలు సముద్రంపాలు చేయడానికైనా ఇష్టపడుతున్నరు గానీ రాయలసీమకు నీరు ఇవ్వడానికి ఇష్టపడడం లేదంటే పాలకులు రాయలసీమకు ఎంత ద్రోహం చేస్తున్నారో అవగతమవుతుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమాఖ్య కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు ఘాటుగా విమర్శించారు.రాయలసీమలో త్రాగడానికి, వేసిన పంటలు ఎండిపోతున్నప్పటికీ పై రెండు ప్రాజెక్టు ద్వారా నీరు విడుదల చేయకుండా నీటినంతా శ్రీశైలం నుండి కరెంటు ఉత్పత్తి చేయడానికి వినియోగించండి అని చీఫ్ సెక్రటరీ గారు చెప్పడాన్ని ధర్నాలో పాల్గొన్న ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి.సాగునీటి విడుదల విషయంలోనే కాకుండా రాయలసీమ ప్రాజెక్టుల మరమ్మత్తులకు కూడా ప్రభుత్వం మొండి చేయి చూపుతోందని యువ నాయకులు అసదుల్లా తీవ్రంగా విమర్శించారు. తుంగభద్ర గేట్ల మరమ్మత్తులకు నిధులు ఇవ్వని ప్రభుత్వ చర్యల వల్ల తుంగభద్ర ఎగువ, దిగువ కాలువల ఆయకట్టు భవిష్యత్తు ప్రమాదకరంగా మారిందని హంద్రీ నది పరిరక్షణ నాయకులు శేషగిరి తీవ్రంగా విమర్శించారు. లక్షలాది ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, లక్షలాది ప్రజల దాహార్తని తీర్చే గోరుకల్లు రిజర్వాయర్ రివిట్మెంట్ కుంగి పోయి ప్రమాదం అంచున వుందనీ...వెంటనే నిధులు మంజూరు చేసి గోరుకల్లు రిజర్వాయర్ ను కాపాడమని రైతులు వేడుకుంటున్నా నేటి వరకు నిధులు ఇవ్వని ప్రభుత్వం అమరావతి అభివ ృద్ధి కోసం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ రాయలసీమకు తీరని ద్రోహం చేస్తున్నారని గడివేముల మండల రైతు నాయకులు రామ్మోహన్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.సాగునీటి కోసం ఉద్యమించి రైతులకు అండగా వుండవలసిన ప్రతిపక్షం అస్సలు ఇది సమస్యే కాదన్నట్లుగా భావిస్తూ జమిలి ఎన్నికల కోసం ఎదురు చూస్తోందని రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యవర్గ సభ్యులు మెహబూబ్ బాషా, శ్రీహరి తీవ్రంగా విమర్శించారు. జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు మియా ఉద్యమ గీతంతో పాలకులకు చురకలు అంటించారు.రాయలసీమ ప్రాజెక్టులకు నీటి విడుదల తక్షణమే చేపట్టాలని, రాయలసీమ ప్రాజెక్టుల నీటి హక్కుల పరిరక్ష ణకు సంబంధించిన అనేక అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సవివరంగా వ్రాసిన ఉత్తరాన్ని జలవనుల శాఖ సూపరింట్ ఇంజినీర్ బాలచం ద్రారెడ్డి గారికి ఈ సందరరేగా ప్రజాసంఘాల నాయకులు అందజేశారు. ఈ విషయాలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకొని పోయి సానుకూల నిర?యాన్ని అత్యంత త్వరగా ప్రకటిస్తామని సూపరింట్ ఇంజనీర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, కెసి కెనాల్ పరిరక్షణ సమితి నాయకులు ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు డేవిడ్, కాశీవిశ్వనాథ యాదవ్, సుంకన్న, యోహాన్, నాగన్న, రమణారెడ్డి, రాఘవేంద్ర గౌడ్, వెంకటరెడ్డి, పట్నం రాముడు, భాస్కర్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, నిట్టూరి సుధాకర్ రావు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీల మెస్ లను మంచి సంస్థకు అప్పగించాలి

## - మంత్రి లోకేష్ బాబుకు, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి వినతి



**వేంపల్లె పల్లె వెలుగు జూన్ 2** రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటీలకు సంబంధించి హాస్టల్ మెస్ లను మంచి సంస్థకు అప్పగించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుని, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి కోరారు. ఆ మేరకు బుధవారం ఉండవల్లిలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. నాలుగు ట్రిపుల్ ఐటీల్లో వేల మంది విద్యార్థి, విద్యార్థినిలు చదువుతున్నారని, వీరికున్న మెస్ లలో భోజనానికి సంబంధించి అనేక సందరాల్లో సమస్యలు వస్తున్నాయన్నారు. నాణ్యమైన ఆహారం, సరిగా భోజనం పెట్టడం లేదని, నిర్వాహకులు విధ్యార్థులతో దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఈ విషయంపై విధ్యార్థులు ఆందోళనకు దిగుతున్నారన్నారు. వీటన్నింటినీ ముగింపు పలకాల్సిన అవసరం ఉందని, భోజన సరఫరాలో అంకితభావంతో పనిచేస్తున్న అక్షయ పాత్ర స్వఛరేద సంస్థకు లేదా ఇతర ఏదైనా మంచి సంస్థకు అప్పగించాలని మంత్రిని విన్నవించారు. దీని ద్వారా విధ్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడమే కాకుండా, ఎలాంటి ఆందోళన ఉండవని, అలాగే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందన్నారు. ఈ విషయంపై త్వరితగతిన నిర?యం తీసుకోవాలని ఎమ్మెల్సీ కోరారు.

# 50 ఏళ్లకు పెన్షన్ మంజూరు చేయాలి

## - కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు డా. సుబ్రమణ్యం



**వేంపల్లె పల్లె వెలుగు జులై 2** కూటమి పార్టీలు ఎన్నికల ముందు చెప్పిన విధంగా బీసిలకు 50 ఏళ్లకే పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డా. సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. బుధవారం వేంపల్లెలోని విలేకరులతో మాట్లాడుతూ బీసిల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వహిస్తుందన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీని నెరవేర్చకుండా బీసిలను మోసగిస్తున్నట్లు ఆరోపించారు. అలాగే సూపర్ సిక్స్ హామీలు అమలులో కూడా విఫలం చెందారన్నారు. ఏపి సిఎం చంద్రబాబుకు బీసిల పట్ల చిత్తశుద్ధి ఉంటే బీసిలకు చెప్పిన పెన్షన్ హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్న దస్తగిరి, ఆంజనేయులు, నారాయణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఎరువుల పంపిణీలో ఇష్టా రాజ్యం

## ఇదేం పంపిణీ అంటున్న రైతులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 2 :** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఎరువుల పంపిణీ విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పంపిణీ చేస్తూ రైతాంగాన్ని అయోమయంలో పడేస్తున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయి. సహకార సంఘంలో ఎరువులు పంపిణీ చేస్తున్నామని సొసైటీ కార్యదర్శి ప్రకటించడంతో గ్రామంలోని రైతులతో పాటు చుట్టుపక్కల రైతాంగం కూడా బుధవారం ఉదయమే సహకార పరపతి సంఘానికి చేరుకున్నారు. గత గత ఏడాది రబీ సీజన్లో ఒక్కొక్క రైతుకు ఐదు బస్తాల చొప్పున యూరియా పంపిణీ చేయడం జరిగింది. ఈ విషయంలో రైతుల అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఐదు బస్తాల ఎరువులు ఏ మూలకు సరిపోవని అప్పట్లోనే ఆందోళన లేవదీశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో కూడా ఇదేవిధంగా రైతులకు పంపిణీ చేయాలని అధికారులు ఆదేశించడం జరిగింది. ఈ మేరకు 80 మెట్రిక్ టన్నుల యూరియాను 15 మెట్రిక్ టన్నుల డిఏపి ని ప్రభుత్వ మంజూరు చేయడం జరిగింది. ఈ మేరకు మండల వ్యవసాయ అధికారి మంగళవారం నాడు సహకార పరిపత్తి సంఘాన్ని సందర్శించి స్టాకును పరిశీలించారు. ఒక్కొక్క రైతుకు సంబంధించిన ఆధార్ కార్డు తో పాటు ల్యాండ్ రికార్డులను కూడా పరిశీలించి గత ఏడాది రబీ సీజన్లో మాదిరే ఐదు బస్తాలు చొప్పున యూరియాను పంపిణీ చేయాలని చెప్పడం జరిగిందని వ్యవసాయ అధికారి పవన్ కుమార్ బుధవారం పేర్కొంటున్నారు. అయితే సొసైటీ కార్యదర్శి మాత్రం వ్యవసాయ అధికారి తనిఖీ చేయకముందే ఒక్కొక్క రైతుకు 10 బస్తాలు యూరియా 10 బస్తాలు డి ఏ పి చొప్పున పంపిణీ చేశారని ఈ విషయంలో రైతులకు ఇచ్చిన రశీదులను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. అయితే ఒక్కొక్క రైతుకు ఐదు బస్తాల యూరియా ఇమ్మని వ్యవసాయ అధికారి చెప్పడాన్ని రైతుల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మొదట్లో పది బస్తాల చొప్పున యూరియా డిఏపి పంపిణీ చేసి బుధవారం నాడు ఐదు బస్తాల యూరియా ఐదు బస్తాల డి ఏ పి పంపిణీ చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.సహకార పరపతి సంఘానికి యూరియా డిఏపి వచ్చిందని తెలుసుకున్న రైతులు ఏ కోడూరు తో పాటు ఈర్నపాడు కడమల కాలువ, సింగవరం,పార్నపల్లి బి కోడూరు, కొత్తపల్లి, ప్రాంతాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున ఇక్కడికి చేరుకున్నారు. సొసైటీ పరిధిలో ఉన్న గ్రామాలతో సొసైటీ కి సంబంధం లేని ఇతర ఇతర గ్రామాలకు చెందిన రైతులు కూడా ఇక్కడికి వచ్చి కేవలం ఆధార్ కార్డు మాత్రమే చూపించి ఎరువులను తీసుకొని వెళ్లి బ్లాకులో అమ్ముకుంటున్నారని ఈ ప్రాంత రైతులు గగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వ రేటు ప్రకారం ఒక యూరియా బస్తా ధర 266 రూపాయలు ఉండగా 400 రూపాయలకు డి ఏపి ధర 1350 రూపాయలు ఉండగా 1500 రూపాయలకు స్థానికేతరులు అమ్ముకుంటున్నారని ఈ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సహకార పరపతి సంఘం ద్వారా ఇస్తున్న ఐదు బస్తాల యూరియా ఏ మూలకు కూడా సరిపోదని రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే ఇంత తక్కువగా ఎరువులను పంపిణీ చేస్తే రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంటుందని విచారం వ్యక్తం చేస్తున్నారు.




# మద్యం సీసాలు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్.




**రుద్రవరం. పల్లె వెలుగు:** మండలంలోని ఆర్ నాగులవరం గ్రామంలో మద్యం సీసాలు విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన దస్తగిరి అనే వ్యక్తి ఇంటి ముందర బెల్టు షాప్ నిర్వహిస్తున్నారని సమాచారం అందడంతో దాడి చేశామన్నారు. ఇందులో భాగంగా అతని వద్ద నుంచి 16 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# రేపు ఆంధ్ర ప్రదేశ్ లో ప్రైవేట్ పాఠశాలల బంద్..



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు: జూలై 2** రాష్ట్రంలో ప్రయివేటు పాఠశాలల యాజమాన్య అసోసియేషన్ కీలక ప్రకటన చేసింది. తమ సమస్యల పరిష్కారానికి డిమాండ్ కోరుతూ రేపు (గురువారం) రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేటు - అన్ ఏయిడెడ్ పాఠశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది.ప్రభుత్వం తీసుకుంటున్న నిర?యాలను ఆహ్వానిస్తూనే.. కొందరు అధికారుల తీరు.. నోటీసుల జారీ వంటి వాటి పైన అసోసియేషన్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తనిఖీల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పుకొస్తున్నారు. తమ డిమాండ్లను పరిగణలోకి తీసుకోవాలని కోరుతూ ఈ బంద్ కు నిర?యించారు. ప్రయివేటు స్కూళ్ల మేనేజ్ మెంట్ అసోసియేషన్ రేపు పాఠశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ప్రకటన చేసింది. ప్రయివేటు పాఠశాలల పై తీసుకుంటున్న ఏకపక్ష చర్యల పై రాష్ట్ర వ్యాప్త నిరసనగా ఈ నిర?యం తీసుకుంటున్నట్లు వెల్లడించింది. రాష్ట్రంలోని అన్ని ప్రయివేటు, ఏయిడెడ్ పాఠశాలల గుర్తింపు పునరుద్దరణ ఎనిమిది సంవత్సరాల నుంచి పది సంవత్సాలకు పొడిగింపు.. ప్రతిభ అవార్డులలో ప్రయివేటు సంస్థల విద్యార్థులను చేర్చినందుకు.. తల్లికి వందనం లో తమ సంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు చెబుతూనే తమ సమస్యలను అసోసియేషన్ వివరించింది. అయితే, కొంత మంది అధికారులు ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల పై అతిగా స్పందించటం పైన ఆవేదన వ్యక్తం చేసిందిపాఠశాలల పై నియమించిన కమిటీలు, తనిఖీలు అమలు చేయటం విచారకరమని పేర్కొంటు న్నాయి. కొంత మంది లేఖలు.. తప్పుడు ఫిర్యాదుల ఆధారంగా ఎప్పటి కప్పుడు నోటీసులు జారీ చేయటాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఆదేశాలు తక్షణం అమలు చేయాలని ఫీల్డ్ అధికారుల నుంచి అగౌరవ సందేశాలు.. హెచ్చరికలు ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల్లో వేదన కలిగిస్తున్నాయ ని పేర్కొన్నాయి. వీటి కారణంగా సిబ్బంది, విద్యార్థులను కలవర పెడుతున్నాయని చెబుతు న్నారు. కొంత మంది అధికారులు తీసుకున్న అన్యాయమైన, ఏకపక్ష నిర?యాలు - ప్రయివేటు అన్ ఎయిడెట్ పాఠశాలల యాజమాన్యాలకు ఇబ్బందిగా మారాయి. గుర్తింపు రద్దు బెదిరింపులకు ప్రతిస్పందనగా రాష్ట్రంలోని అన్ని ప్రయివేటు పాఠశాలలు జూలై 3న మూసివేయాలని నిర?యించారు. ప్రభుత్వం తమ వేదన అర్దం చేసుకొని తమ హక్కులను కాపాడాలని కోరుతున్నారు. నియమాలను పరిశీలించకుండా నోటీసులు.. చర్యల కు ఉపక్రమించ వద్దని అభ్యర్ధిస్తున్నారు.

# కౌలు కార్డు ఉంటేనే ప్రభుత్వ పథకాలకు అర్హులు





**దొర్నిపాడు జూలై రెండు పల్లె వెలుగు న్యూస్** భూములు లేని రైతులు రైతుల దగ్గర నుండి భూములు కౌలుకు తీసుకొని పంటలు సాగు చేసే ప్రతి ఒక్క రైతు కౌలు కార్డు కలిగి ఉంటే ప్రభుత్వ పథకాలు పొందేందుకుఅర్హులని మండల వ్యవసాయ అధికారిని ప్రమీల అన్నారు ,బుధవారం దొర్నిపాడు మండలంలోని గుండుపాపల గ్రామంలో పొలం పిలుస్తోంది రా కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ భూమి లేని రైతులు తప్పనిసరిగా కౌలు గుర్తింపు కార్డు పొందాలని తెలిపారు.ఈ గుర్తింపు కార్డు ద్వారా అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు, ఎప్పుడైనా ప్రక ృతి వైపరీత్యం వల్ల పంట నష్టం జరిగితే నష్టపరిహారం పొందవచ్చు. అదేవిధంగా పండించిన ధాన్యాలను మద్దతు ధరకుపంటలను విక్రయించ వచ్చు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కౌలు రైతులు పంట సహాయం పొందవచ్చు. కనుక ప్రతికౌలు రైతులు తప్పని సరిగా కౌలు కార్డు నుసంబంధిత వి.ఆర్.ఓ ద్వారా తీసుకోవాలనిఆమెతెలిపారు, పంట మార్పిడులు చేయుట వలన అధిక దిగుబడులు వస్తాయనిరైతులకు సూచించారు, పంట నమోదు తప్పని సరిగా చేయించుకోవాలి తెలిపారు,కార్యక్రమంలోవ్యవసాయ శాఖ సిబ్బందిరైతులు పాల్గొన్నారు

# పంటల బీమా తప్పనిసరి మండల వ్యవసాయ అధికారి గారు.

**సి బెలగల్ పల్లె వెలుగు జులై 2** సి బెలగల్ మండలంలోని పోలకల్ గ్రామం నందు పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు సోదరులు ఈ సంవత్సరం ఖరీఫ్ లో సాగు చేస్తున్నటువంటి పంటలకు క్రాఫ్ ఇన్సూరెన్స్ ,(పంటల బీమా) పథకం గురించి రైతులకు వివరించారు. రైతు సోదరులు ఖరీఫ్ సీజన్లో సాగు చేసినటువంటి పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన మరియు వాతావరణ బీమా యోజన కింద వివిధ పంటలకు కింద చూపిన విధంగా ఇన్సూరెన్స్ చెల్లించిన యెడల వారి పంటలకు బీమా సౌకర్యం కల్పించబడుతుందని తెలియజేశారు .పంట వివరాలు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ఎకరం నకు వరి 80 రూపాయలు, మొక్కజొన్న 66 /- రూపాయలు, కందులు 44/- ఎండుమిరప 360 జొన్న 38 ఆముదం 36 /-రూపాయలు మరియు కొర్ర 32/- ఉల్లి 90/- రూపాయలు సజ్జలు 32/- రూపాయలు చొప్పున ఎకరంనకు చెల్లిస్తే మండల బీమా వర్తిస్తుందని అదేవిధంగా వాతావరణ బీమా యోజన పథకం ద్వారా పత్తి పంట ఎకరమునకు 2,000/- వేరుశనగ పంట 500 రూపాయలు చెల్లించినట్లయితే వారి యొక్క పంటలకు బీమా చేయబడుతుంది దీనికి సంబంధించి తమ గ్రామంలోని రైతు సేవా కేంద్ర ఇన్చార్జిలను సంప్రదించాల్సిందిగా మండల




వ్యవసాయ మల్లేష్ కుమార్ తెలియజేశారు. అదేవిధంగా ఇంకా ఎవరైనా ఖరీఫ్ సీజన్ సాగు చేయని వారు ఉన్నట్టయితే వారికి కందులు, వేరుశనగ మరియు జొన్నల విత్తనాలు సబ్సిడీ ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకం కి అర్హులై ఉన్నవారు ఎవరైనా ఇంకా ఈ కేవైసీ చేయించుకొని వారు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్ర ఇన్చార్జి సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఈఓ హిమబిందు వివిఏఆఫ్రిన్ మరియు ఎంపీ ఈఓ భాస్కర్ మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# సమీక్ష సమావేశం నిర్వహించిన ముఖ్య కార్యనిర్వహణ అధికారి నాసర రెడ్డి




**సి బెలగల్ పల్లె వెలుగు జూలై 2** మండల ప్రజా పరిషత్ కార్యాలయం సి. బెళగల్ నందు ముఖ్య కార్య నిర్వహణ అధికారి జిల్లా ప్రజా పరిషత్ కర్నూలు జి. నాసర రెడ్డి పంచాయతి కార్యదర్శులు ఇంజనీరింగ్ సహాయక కార్యనిర్వాహక ఇంజనీర్ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం వారిచే సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది, మరియు కంబదహాల్, సి. బెళగల్, బురాన్ దొడ్డి, ఎనగండ్ల, గుండ్రెవుల గ్రామముల ఎందు చెత్త నుండి సంపద తయారీ కేంద్రములు తనిఖీ చేయడ%శీ% జరిగినది. పంచాయతీ కార్యదర్శులకు చెత్త నుండి సంపద కేంద్రము లో నిర్వహణ మరియు ఇంటింటి చెత్త సేకరణపై పలు సూచనలు జారీచేయడం జరిగినది సమీక్ష సమావేశం నందు చర్చించిన అంశములు ఇంటింటి చెత్త సేకరణపై ప్రజల నుండి( ఐవి ఆర్ఎస్ )కాల్స్ ద్వారా సేకరించిన అభిప్రాయములలో యాభై శాతం కంటే తక్కువ అభిప్రాయములు తెలిపిన గ్రామములు కంబదహాల్, సి. బెళగల్ 1%ఙ%2, ఎనగండ్ల, పలుకుదొడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించి గ్రామ పంచాయతిలో ఇంటింట చెత్త సేకరణ చేయు విషయంపై ప్రజలతో మమేకమై అవగాహన కలిపించి తదుపరి ప్రభుత్వం( ఐవిఆర్ యస్)కాల్స్ ద్వారా సేకరించిన అభిప్రాయములలో నూరు శాతం అభివ ృద్ధిపై చర్యలు తీస్కోవలసినదిగా ఎంపీడీఓ, (డివై) ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులకు ఆదేశములు జారీ చేసి ఉన్నారు. క్లోరినేషన్, (ఓహెచ్ఎస్సార్ ) ట్యాంకులు శుభ్రం చేయుట, (ఓహెచ్ఆర్ఎస్) ట్యాంకులకు నిచ్చెనలు పై మూతలు ఏర్పాటు చేయుట, నీటి పరీక్షలు నిర్వహించుట, పైపులైన్ లేకేజీలు అరికట్టుట, బీట్ టాప్ లు తొలగించుట, చేతి పంపుల రేపేర్, వారసత్వ వ్యర్థాలు తొలగించుట మరియు (పిఆర్-1) యాప్ నందు నమోదు చేయుట పై సమీక్ష సూచనలు జారీచేసినారు. గ్రామ వార్డు సచివాలయ శాఖ వారిచే నిర్వహించుచున్న పెండింగ్ సిటిజెన్ ఈ కేవైసీ మ్యాన్ డేటరీ బయో మెట్రిక్, ఆధార్ అప్ డేషన్ వాహన డేటా మరియు ఇతర సర్వేలు వారం రోజుల లో పూర్తి చేయవల్సినదిగా ఆదేశించదమైనది. ఓడిఎఫ్ం గ్రామములుగా మార్చుటకు తీస్కోవల్సిన చర్యలు (చెత్త నుండి సంపద తయారీ కేంద్రములు మరియు మురుగు నీటి నిర్వహణ, అన్ని కుటుంబములు వ్యక్తిగత మరుగు దొడ్లు కలిగిఉండుట,గ్రామం పరిశుభ్రముగా ఉండుట) మరియు వ్యక్తిగత మరుగు దొడ్లు సర్వే త్వరగా పూర్తిచేయవల్సిందిగా ఆదేశించడం అయినది. ఎనగండ్ల గ్రామ సచివాలయం నందు చెత్త నుండి సంపద తయారీ కేంద్రములు తనికి చేసి సిబ్బందితో సమీక్ష నిర్వహించి హాజరు నమోదు చేయని సిబ్బందిపై తహశీల్దార్ కి హాజరు నమోదు చేయుటకు చర్యలు తీసుకోవలసినదిగా సూచనలు జారీచేయడమైనది.

# మా ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారు.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్





## ..బుధవారపేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్
## ..ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో చేసిన మంచిని వివరించిన మంత్రి టి.జి భరత్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** తమ ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు పూర్తిగా సంత ృప్తి వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 15వ వార్డు బుధవారపేటలో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివ ృద్ధిని వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఏ ఏ పథకాలు అందుతున్నాయో వివరాలు అడిగారు. ఏడాది కాలంలో మీకు ఎమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని అడిగారు. అనంతరం మంత్రితో స్థానికులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు తమకు అందుతున్నాయని బదులిచ్చారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం పథకాలు తమకు వర్తించినట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా వార్డులో పేరుకుపోయిన సమస్యలు కూడా పరిష్కారమయ్యాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు, మంత్రి టి.జి భరత్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు వివరించి, ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే సీఎం చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. వార్డు మొత్తం తిరిగిన తర్వాత చిన్న చిన్న సమస్యలు తమ దృష్టికి తెచ్చారని.. వీటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మాటిచ్చిన విధంగా అన్ని హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు. త్వరలో మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్ ఇస్తున్నామని, తల్లికి వందనం, అన్నా క్యాంటీన్ల వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తో రాష్ట్రానికి పరిశ్రమలు భారీగా వస్తున్నాయన్నారు. రాయలసీమను అభివ ృద్ధి చేసేందుకు ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొస్తున్నట్లు చెప్పారు. అనంతపురం నుండి కర్నూలు వరకు ఇండస్ట్రియల్ కారిడార్ అభివ ృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎలా వ్యవహరించాలో తెలుసుకోవాలని వారికి హితవు పలికారు. లేదంటే ఇప్పుడిచ్చిన తీర్పు కూడా రాబోయే రోజుల్లో దక్కదన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో





**నందవరం పల్లె వెలుగు జులై 2** నందవరం మండలం మిట్ట సోమాపురంలో పర్యటించిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గ్రామస్థులతో సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏడాదిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివ ృద్ధి కార్యక్రమాలను వారికి వివరించారు. గ్రామస్తులు పింఛన్లు, తలికి వందనం, రోడ్లు మరియు డ్రైనేజీలు, త్రాగునీటి సరఫరా, చెత్త సేకరణ మరియు పారిశుద్ధ్య సమస్యలు, అలాగే గ్రామంలో ఉన్న హై స్కూల్ అవసరం గురించి పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఈ ప్రతీ అంశంపై సమగ్రంగా స్పందించి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంపీడీవో పుల్లయ్య, ఏ ఈ నరసింహులు, టిడిపి నాయకులు, ఎంపీటీసీ వీరేష్ బొడ్డన్న, లింగన్న, కార్యకర్తలు పాల్గొన్నారు



# ప్రైవేట్ పాఠశాలలపై ఏకపక్ష నిర్ణయాల పట్ల నిరసన

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 2 :** ప్రైవేట్ పాఠశాలలపై ప్రభుత్వం ఏకపక్ష నిర?యాలను తీసుకోవడం పట్ల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం నిరసన వ్యక్తం చేస్తూ ఉంది. రాష్ట్రంలోని అన్ ఎయిడెడ్ పాఠశాలల తరఫున గుర్తింపు పునరుద్ధరణను ఎనిమిది సంవత్సరాల నుండి పది సంవత్సరాల వరకు పొడిగించినందులకు మరియు ప్రతిభ అవార్డులకు మా విద్యార్థులను కూడా చేర్చినందుకు తల్లికి వందనం మా తల్లిదండ్రులు కూడా ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి క ృతజ్ఞతలు తెలియజేశారు. అయితే కొంతమంది అధికారులు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై అతిగా స్పందించడం, పాఠశాలలపై త్రీ మాన్ కమిటీలు, తనిఖీలకు అమలు చేయడం చాలా దురద ృష్టకరమని నంద్యాల జిల్లా పాఠశాల ల అధ్యక్షుడు బిజ్జం వెంకటసుబ్బారెడ్డి, కార్యదర్శి భాస్కర్, ట్రెజరర్ హుస్సేన్ భాష పేర్కొన్నారు. కొన్ని ఏకపక్ష వార్తలు లేదా కొంతమంది వ్యక్తుల వల్ల తప్పుడు ఫిర్యాదుల కారణంగా ఎప్పటికప్పుడు నోటీసులు జారీ చేయమనడం వాటిని అమలు చేయమనడం కొంతమంది ఫీల్డ్ అధికారుల నుండి అ గౌరవ కరమైన హెచ్చరికలు, వంటి చర్యలు ప్రైవేటు యాజమాన్యాలతో తీవ్రమైన వేదనను కలిగిస్తున్నాయని అన్నారు. కొంతమంది అధికారులు తీసుకున్న అన్యాయమైన ఏకపక్ష నిర?యాల కారణంగా ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలను ఆర్టిఇ 12-1.సి తగిన ధ్రువీకరణ లేకుండా తీర్చుకోవాలని బలవంతం చేయించడం, పాఠశాలలకు షోకాజ్ నోటీసులతో వేధించడం గుర్తింపు రద్దు చేస్తామని బెదిరించడం వంటి చర్యలకు ప్రతిస్పందనగా రాష్ట్రంలోని అన్ ఎయిడెడ్ ప్రైవేటు పాఠశాలలు జూలై 3న మూసివేయబడతాయని అన్నారు. ప్రభుత్వం మా వేదన అర్థం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని మా హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తూ ఉన్నామని తెలిపారు . నియమాలను సరిగ్గా పరిశీలించకుండా ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా చర్యలకు ఉపక్రమించరాదని అధికారులకు అభ్యర్థిస్తున్నామని అన్నారు. రాష్ట్రంపై ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఆంధ్రప్రదేశ్ లోని 55 శాతం కంటే ఎక్కువ మంది ఉన్న విద్యార్థులకు సేవలందిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై 85% పాఠశాలలు ప్రభుత్వం చేసే ఖర్చులో మూడవ వంతు కన్నా తక్కువ ఉన్న ఫీజులకే నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు మేము గర్విస్తున్నామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏదైనా అంతరాయం ఏర్పడితే అది పదివేల మంది యాజమాన్యాలకు ప్రభావితం చేయడమే కాక మూడు లక్షల మంది సిబ్బందిని 40 లక్షల మంది విద్యార్థులను కూడా ప్రభావితం చేస్తుందని అన్నారు.

# ౖతెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బోయ చంద్రశేఖర్



**సి బెలగల్ పల్లె వెలుగు జులై 2** సి.బెళగల్ ఎన్టీఆర్ వడ్డెర కాలనీలో 149 150 151 బూతులలో డోర్ టు డోర్ తిరిగి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి లబ్ధిదారులకు వివరించారు సీఎం చంద్రబాబుసారథ్యంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంది. విధ్వంసం. టీడీపీ, జనసేన, బీజేపీ జట్టుకట్టి జనం మధ్యకు వెళ్లాయి. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకొని ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టింది. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలు ద్వారా 'ఇంటింటా సంక్షేమం.. పల్లెపల్లెన ప్రగతి చేసి చూపిస్తాం' అంటూ ప్రధాన హామీలు ఇచ్చారు. ఏడాది పాలనలో వ ృద్ధులకు పింఛన్ రూ.4 వేలకు పెంపు, తల్లికి వందనం, దీపం, మెగా డీఎస్సీ.. వంటి హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేశారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి సన్నాహాలు చేస్తున్నారు. ఏడాదిలో సాధించిన విజయాలు, సంక్షేమం, చేపట్టిన అభివ ృద్ధి పనులు ఇంటింటికీ వెళ్లి వివరించడమే కాక ఇంటింటికీ ఇవ్వాల్సిన సంక్షేమం, పల్లెలో చేయాల్సిన అభివ ృద్ధిపై ప్రణాళికలు తయారు చేయడమే మహోన్నత ఆశయంతో నేటి నుంచి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చిన్న తిమ్మప్ప ఎంపీటీసీ ఈరన్న గౌడ్ తెలుగు యువత హరి రామక ృష? స్వామి ఉపేంద్ర వల్లి చెన్నకేశవులు క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**గూడూరు పల్లె వెలుగు జూలై 2** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గూడూరు మండలం, %ఖ%. నాగలాపురం గ్రామంలో, ముందుగా సుంకులా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని, వేద పండితుల ఆశీర్వదాలు తీసుకొని,సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, చంద్రబాబు నాయుడు అందించిన తల్లికి వందనం, దీపం పథకం, యువతకు ఉపాధ్యాయ పోస్టులు, అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ,%చీ=% భరోసా పెన్షన్లు, పథకాలను ప్రజలకు వివరించి, రాబోయే రోజులలో చేపట్టబోయే అభివ ృద్ధి పథకాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు

# చంద్రబాబును కాపాడాలి.. కేసీఆర్ ను తిట్టాలి.. ఇదే రేవంత్ రెడ్డి పని: గంగుల

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీపీ) ఒక ప్రహసనమని, అందులో కొత్తదనం ఏమీ లేదని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. కేవలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నిందించడం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కాపాడటమే రేవంత్ పని అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టుపై ప్రభుత్వం యుద్ధం ప్రకటిస్తుందని ఆశిస్తే, అందుకు భిన్నంగా పాత పాటనే పాడారని గంగుల ఎద్దేవా చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పేరుతో లక్షల రూపాయల ప్రజాధనాన్ని వ ృథా చేశారని మండిపడ్డారు. ఈ అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు వాస్తవాలను బయటపెట్టి, ప్రభుత్వాన్ని నిద్రలేపారని అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేవలం లేఖ రాయడంతోనే సరిపెట్టారని, సమస్య తీవ్రతను కేంద్రానికి వివరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. "ప్రభుత్వం వద్ద సరైన సమాచారం లేదు. ఎంతసేపూ రోజా రొయ్యల పులుసు గురించి మాట్లాడటం తప్ప రేవంత్, ఉత్తమ్‌లకు విషయంపై పట్టు లేదు" అని గంగుల వ్యాఖ్యానించారు. కేసీఆర్ గోదావరి జలాలు వాడుకోమని చెప్పడం బనకచర్లకు అనుమతి ఇచ్చినట్టు ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బనకచర్ల అంశంపై చర్చించేందుకు ప్రభుత్వం వెంటనే అసెంబ్లీని సమావేశపరచాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, "వచ్చే సోమవారమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలి. మా తరఫున హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారు. ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్ రెడ్డి లేదా మరెవరైనా ప్రజెంటేషన్ ఇవ్వాలి" అని సవాల్ విసిరారు. బనకచర్లకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు నిరాకరించడం బీఆర్ఎస్ సాధించిన విజయమని, ప్రాజెక్టు పూర్తిగా ఆగిపోయే వరకు తమ పోరాటం కొనసాగుతుందని గంగుల కమలాకర్ స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్, రాష్ట్ర లిడి క్యాప్ చైర్మన్,





## ఎస్సీ కార్పొరేషన్ డిప్యూటీ మేనేజర్ లను కలిసిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 2 జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సలహాదారుడు అంజినయ్య మాదిగ ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కలక్షేత్రం స్థలం పక్కన ఉన్న ప్రైవేట్ ఆవరణం నందు నేడు విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్,లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, ఎస్సీ కార్పొరేషన్ డిప్యూటీ మేనేజర్ లను కలిసిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో దళిత గిరిజనులపై హత్యలు, దాడులు,మానభంగాలు, భూకబ్జాలు, కుల వివక్షత, అంటరానితనములు పెట్రేగిపోతున్న జిల్లా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటు, ఎస్సీ ఎస్టీ కేసులను ఆదోని డివిజన్ డిఎస్పీలు ఫాల్స్ చేస్తూ ముద్దాయిలకు కొమ్ముకాస్తున్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ లోన్లు వెబ్ సైట్ ను ఆఫ్ చేయడం జరిగింది వెంటనే వెబ్సైట్ ఓపెన్ చేసి బ్యాంకు లింకుడు %అంటుఎం% స్కీముల్ కింద లోన్లు మంజూరు చేసి, కర్నూలు జిల్లాకు లిడ్ క్యాప్ ను ఏర్పాటు చేయాలని మాట్లాడం జరిగింది.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కన్వీనర్ మణికుమార్, జై భీమ్ %వీ౯ూా% ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శావల బుజ్జిబాబు మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శావల సత్యానందం,జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శావల శాంతిరాజు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గం ఇన్చార్జి మాదాసుల రాజబాబు, కర్నూల్ టౌన్ నాయకులు కరుణాబాబు, ప్రేమ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు నియోజకవర్గం యువజన విభాగ అధ్యక్షులు డి.నజీర్ అహమ్మద్ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు,,,,,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 2 వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి యువజన విభాగ సమావేశం సందరరేగా, ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి.నజీర్ అహమ్మద్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి మాన్యులైన వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందరరేగా ఆయన, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ మార్గం నిర్దేశం,సూచనల ప్రకారం యువతతో కలిసి చేపడుతున్న ఉద్యమాత్మక కార్యక్రమాలపై, పార్టీ పట్ల యువతలో పెరుగుతున్న నిబద్ధతపై మరియు పార్టీ బలోపేతానికి తమ విభాగం పాటుపడుతున్న క ృషిపై సమగ్రంగా వివరణ ఇచ్చారు. నాయకత్వ లక్షణాలతో కూడిన యువజన శక్తి, పార్టీ భవిష్యత్తుకు మూలస్తంభంగా నిలుస్తుందని పేర్కొన్నారు.శ్రద్ధ, వినయంతో పార్టీ సేవలో నిమగ్నమైన నజీర్ అహమ్మద్ సేవలను ప్రశంసించిన జగన్ మోహన్ రెడ్డి యువజన విభాగం మరింత ప్రభావవంతంగా పనిచేసేందుకు స్పష్టమైన మార్గనిర్దేశం అందించారు. ఈ భేటీ, నాయకత్వ స్థాయిలో యువతకు ఇచ్చిన ప్రోత్సాహానికి ప్రతీకగా నిలిచింది.



# బహుజన సమాజ్ పార్టీ కర్నూల్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు గుదిపి సామేలు





ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 2 కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం నివాసి అయిన గుదిపి సామేలు ని కర్నూలు జిల్లా అధ్యక్షునిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు లిబందెల గౌతమ్ ప్రకటించడం జరిగింది గుదిపి సామేలు కర్నూలు జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక అయినందున ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మిగనూర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన అభినందన సభలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర కార్యదర్శి మరియు రాయలసీమ జోనల్ ఇంచార్జ్ మంచాల లక్ష్మీనారాయణ నియామక పత్రం అందజేయడం జరిగింది ఈ అభినందన సభకు అధ్యక్షత ఆలురూ నియోజకవర్గ ఇన్చార్జి రామలింగయ్య బాధ్యత వహించడం జరిగింది. ముఖ్య అతిథి అయినటువంటి మంచాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలను కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక మోసపూరితమైన హామీలను ఇచ్చి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని చేపట్టి ఇంతవరకు హామీలలో కనీసం సగం కూడా నెరవేర్చని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉన్నది అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇంతవరకు రైతులకు ఎటువంటి ఆర్థిక సహాయం అందించకపోగా,మహిళలపై జరుగుతున్నటువంటి దురాగతాలను అరికట్టలేకపోతున్నదని రాబోయే రోజులలో బహుజన సమాజ్ పార్టీని అధికార దిశగా తీసుకెళ్లి బహుజనులకు జరుగుతున్న అన్యాయాలను జరగకుండా ఆపుతామని అలాగే ఎస్సీ, ఎస్టీ ,బిసి, మైనారిటీ లు అయినటువంటి బహుజనులు ఎవరి వాటా వారికీ జనాభా దమాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో అందరికీ సీట్లతో పాటు ఆర్థిక సమానత్వం బహుజన సమాజ్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గుదిపి సామేలు ని నియోజకవర్గస్థాయి నాయకులందరూ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమలో కర్నూలు జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్,ఆలూరు నియోజకవర్గం అధ్యక్షులు రామలింగయ్య, ఎమ్మిగనూరు నియోజకవర్గం అధ్యక్షులు ఆరేకంటి నాగరాజు, మంత్రాలయం నియోజకవర్గం అధ్యక్షులు మోహన్, ఆదోని నియోజకవర్గం అధ్యక్షులు ఫయాజ్ భాష , ఎమ్మిగనూరు అసెంబ్లీ ఇంచార్జి అంద్రి బంగారప్ప, బహుజన సమాజ్ పార్టీ మాజి జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు హనుమన్న పార్టీ నాయకులు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో యువకుడు మ ృతి.



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం తమ్మడపల్లె గ్రామానికి చెందిన కొలా శేషాద్రి (18) అనే యువకుడు ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మ ృతి చెందాడు. బుధవారం సాయంత్రం బంధువుల ఇంటికి వెళ్ళాడు. ఆ సమయంలో వర్షం కురుస్తుండగా, రేకుల షెడ్డుకు ఉన్న ఇనుప కమ్మెలపై సర్వీస్ వైర్ జాయింట్ ఉండడంవల్ల, స్తంభాలకు విద్యుత్ సరఫరా కావడంతో షాక్ కు గురై కింద పడిపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మ ృతి చెందాడని మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఘటన స్థలానికి చేరుకొని, యువకుడి మ ృతికి గల కారణాలపై ఆరా తీయగా, సర్వీస్ వైర్ డామేజ్ వల్లనే ప్రమాదం చోటుచేసుకుందని గుర్తించామని తెలిపారు. ప్రజలు ఇప్పటికైనా అప్రమత్తంగా ఉండాలన్నారు.తమ ఇళ్లల్లోని సర్వీస్ వైర్లు డామేజ్ ఉంటే వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందజేయాలని కోరారు.

# అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక మంత్రి సీతక్క పై, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోకన్నపై తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం...





## నమస్తే తెలంగాణ పత్రికకు నిప్పటించిన ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య.. నిరంతరం జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు అశోకన్న ఎమ్మెల్యే,ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికను తన భుజస్కందాలపై వేసుకొని గెలిపించిన నాయకుడు అశోకన్న..

ములుగు జిల్లా ప్రతినిధి జూలై 2 (పల్లె వెలుగు న్యూస్) బుధవారం రోజున మంగపేట మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అత్యవసర సమావేశాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి . ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య. విచ్చేసి తప్పుడు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ సొంత పత్రిక నమస్తే తెలంగాణ పత్రికను కాల్చారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... గత రెండు మూడు రోజులుగా బి ఆర్ ఎస్ సొంత పత్రిక నమస్తే తెలంగాణ పత్రిక లో ప్రచురిస్తున్నటువంటి తప్పుడు వార్తలను మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం, అదేవిధంగా మా నాయకుడు నిత్యం అనుక్షణం ప్రజాహితమై ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై ప్రతిక్షణం రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క ద ృష్టికి తీసుకెళ్తూ ప్రజా సమస్యల పరిష్కారానికై క ృషి చేస్తు, గత శాసనసభ ఎన్నికలలో పార్లమెంట్ ఎన్నికలలో ఎమ్మెల్సీ ఎన్నికలను తన బుజస్కందాలపై వేసుకొని అత్యధిక మెజారిటీతో అభ్యర్థులను గెలిపించి నిత్యం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీని బలోపితానికి క ృషి చేస్తూ సీనియర్ జూనియర్ అనే భేదం లేకుండా అందర్నీ సమన్వయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తనదైన శైలిలో ప్రతి గడపగడపకు వాడవాడనా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో నిత్యం చర్చించి ప్రజలందరికీ అందే విధంగా ప్రణాళికలను చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని 100% విజయతీరాలకు తీసుకెళ్లే విధంగా ప్రణాళికలు చేస్తున్న మా నాయకుడి పై ఎవరో ఆకాశ రామన్న (నాగన్న) పేరుతో ఇష్టం వచ్చిన రీతిలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న పై తప్పుడు వార్తలు రాసిన నమస్తే తెలంగాణ పేపర్ యాజమాన్యం తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ బిజెపి బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర వహించాలి ( ప్రజా సమస్యలను ప్రభుత్వానికి సూచన చేసే విధంగా ఉండాలి తప్ప ) ప్రజా నాయకులపైన బురద జల్లలి అనే చిల్లరా రాజకీయాలు మానుకొని ప్రజల మధ్యలో ఉండి ప్రజలకు సేవ చేయాలని అన్నారు ఈ కార్యక్రమం లో...

జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నరసింహరావ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుల్లా,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, మండల అధ్యక్షులు తిరుపతి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షులు సయ్యద్ హుసేన్,

**మండల సీనియర్ నాయకులు..** కాకర్ల శ్రీనివాస్, ఎర్రంగారి సురేష్, బసరికాని హరిక ృష?, బోడ బొర్రయ్య, పైగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎడ్ల నరేష్,బోడ రామచంద్ర, ఏంపల్లి విరస్వామి, మూగల చంటి,బసరికాని నాగార్జున, గజర్ల రాజు, మద్దెల ప్రవీణ్, మెడిద సతీష్, భూక్యా కుమార్,దుర్గం ప్రసాద్, బిల్పటి నరేష్, గద్దల సాయి, రవి, తదితరులు పాల్గొన్నారు....

## నిజాయితీని చాటుకున్న హెచ్ఆర్ఆర్ గ్రూప్ హోటల్స్ మేనేజ్మెంట్

### బాధితులకు బంగారు ఆభరణాలు అప్పగింత




హైదరాబాద్ జులై 02 పల్లె వెలుగు ప్రతినిధి : ఏమైనా వస్తువులు పోగొట్టుకుంటే ఇక పోయినట్లే అని అనుకుంటాం. అవి ఎవరికైనా దొరికితే చటుక్కున జేబులో వేసుకునే వాళ్ళు చాలామంది. ఇక అవి డబ్బులో,విలువైన వస్తువులో అయితే వారి ఆనందానికి అవధులు ఉండవు. అయితే తమిళనాడు రాష్ట్రానికి చెందిన అరవింద్ తన కుటుంబ సభ్యులతో పని నిమిత్తం హైదరాబాద్ పట్టణానికి మంగళవారం వచ్చారు. అనంతరం రాత్రి పడుకోవడానికి హైదరాబాద్ నగరంలోని ఆర్టీసీ క్రాస్ రోడ్ లో ఉన్న హెచ్ఆర్ఆర్ గ్రూప్కి సంబంధించిన శ్రీ సాయి హోటల్లో రూమ్ తీసుకొని నిద్రించారు. ఉదయం హోటల్ ఖాళీ చేసి వారు వెళ్లగా హోటల్ కి సంబంధించిన వర్కర్స్ శు భ్రం చేస్తుండగా వారికి ఈ ఆభరణాలు కనిపించగా మేనేజ్మెంట్ కి అప్పజెప్పారు. అనంతరం వారు హెచ్ఆర్ఆర్ గ్రూప్ అధినేత మడప హర్షవర్ధన్ రెడ్డి కి తెలియజేశారు. వారు విషయం తెలుసుకున్న వెంటనే సంబంధిత బాధితుల వివరాలు సేకరించి సమాచారాన్ని అందించారు. బుధవారం మధ్యాహ్నం హోటల్ శ్రీ సాయి కి చేరుకొని వారి వివరాలు తెలుపగా సుమారు 30 వేల విలువైన బంగారాన్ని బాధితులకు అప్పగించారు. హోటల్ మేనేజ్మెంట్ నిజాయితీని చూసి హెచ్ఆర్ఆర్ గ్రూప్ అధినేత హర్షవర్ధన్ రెడ్డి తో పాటు స్థానికులు వారిని అభినందించారు.

## మైనర్ విద్యార్థిపై మహిళా టీచర్ లైంగిక వేధింపులు.. ముంబైలో ఘటన

దేశ ఆర్థిక రాజధానిలో ఓ మహిళా ఉపాధ్యాయురాలు మైనర్ విద్యార్థిపై లైంగిక వేధింపులకు పాల్పడింది. నలభై ఏళ్ల వయసున్న ఆ టీచర్ పదహారేళ్ల బాలుడిపై ఈ అమానుషానికి పాల్పడింది. బాలుడి స్నేహితురాలితో రాయబారం నడిపి, తనతో సన్నిహితంగా మెలిగేలా ప్రోత్సహించింది. ఈ ఘటన తర్వాత బాలుడు యాంగ్జైటీతో బాధపడగా.. ఉపాధ్యాయురాలు తనకొచ్చిన సొంత వైద్యం చేసింది. యాంగ్జైటీ తగ్గేందుకు టాబ్లెట్లు ఇచ్చింది. బాలుడి ప్రవర్తనలో మార్పు గమనించి కుటుంబ సభ్యులు నిలదీయడంతో టీచర్ నిర్వాకాన్ని బాలుడు బయటపెట్టాడు. అయితే, కొన్ని రోజులు గడిస్తే చదువు పూర్తవుతుంది, టీచర్ వేధింపులు తప్పుతాయని ఆలోచనతో బాలుడి తల్లిదండ్రులు విషయాన్ని బయటపెట్టలేదు. స్టడీ పూర్తిచేసుకుని ఆ స్కూలు నుంచి బయటకు వచ్చేసినా ఆ టీచర్ వేధింపులు ఆగకపోవడం, ఇంట్లో పనిమనిషితో రాయబారం పంపడంతో బాధితుడి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఆ టీచర్ కు వివాహం జరిగిందని, పిల్లలు కూడా ఉన్నారని బాలుడి పేరెంట్స్ చెప్పారు. వారి ఫిర్యాదుతో పోలీసులు సదరు టీచర్ పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. బాధితుడు పదకొండో తరగతి చదువుతున్నప్పటి నుంచే ఉపాధ్యాయురాలి వేధింపులు మొదలయ్యాయని పోలీసులు తెలిపారు. అప్పటి నుంచే బాలుడితో అసభ్యకరంగా ప్రవర్తించేదని, పలు సందరాల్లో లైంగిక సంబంధం కోసం సైగలు చేసిందని వివరించారు. 12 వ తరగతిలోకి వచ్చాక బాలుడు తనను దూరం పెడుతుండడంతో ఉపాధ్యాయురాలు మరో పన్నాగం పన్నిందన్నారు. తనతో సన్నిహితంగా మెలగాలని బాలుడి స్నేహితురాలితో చెప్పించిందని తెలిపారు

## మ ృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

### మండల పార్టీ యువ నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్



వెల్దండ జూలై 2 (పల్లె వెలుగు దినపత్రిక): వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన భూషరాజు సత్యమ్మ అనారోగ్యంతో మ ృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెల్దండ యువజన మండల నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్ ఉదయం మ ృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. సత్యమ్మ మ ృతి ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు అంజి యాదవ్, లట్టు యాదవ్, మహేష్ యాదవ్, అర్జున్,శివ పాల్గొన్నారు...

# గుడిసెలు లేని గృహాలే లక్ష్యం.





### ఇందిరమ్మ గృహాల భూమి పూజ లో పాల్గొన్న సతీష్ గౌడ్.

### అర్హులను ఎంపిక చేసిన ఎమ్మెల్యేకి లబ్ధిదారుల కృతజ్ఞతలు

భూపాలపల్లి జూలై 02 పల్లె వెలుగు ప్రతినిధి: ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని ప్రతి నిరుపేద కు దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి గుడిసెలు లేని గృహాలను నిర్మించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజల ప్రభుత్వం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషి చేస్తున్నారని టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు.మండలంలోని అంకుషాపూర్,ఆరెపల్లి,బండపల్లి,ఏంపేడు,గ్రామాలలో మంజూరైన ఇందిరమ్మ గృహాలకు బుధవారం ఆయన ఆయా గ్రామ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు.అనంతరం సతీష్ గౌడ్ మాట్లాడుతూ,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ గృహాలు నిర్మించిందని,పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఆశ చూపి ప్రజలను మోసం చేయగా నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదల గృహ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేస్తూ,అన్ని గ్రామాలకు దశలుగా బెదర లేకుండా ఎలాంటి లంచాలకు తావు లేకుండా నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందని దీంతో నిరుపేదల సొంతంటి కల నేడు సహకారం కాబోతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.ఇది మొదటి దశ మాత్రమేనని,మరిన్ని దశలలో అన్ని గ్రామాలలోని పేదలకు ఇండ్లు కచ్చితంగా ఈ ప్రభుత్వం మంజూరు చేసి రాష్ట్రంలో గుడిసె లేని గృహాలను చూడడమే లక్ష్యంగా పనిచేస్తుంది అన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ,రూపాయి ఖర్చు లేకుండా మా ఇంటి లేని బాధలను అర్థం చేసుకొని నిజమైన అర్హులను ఎంపిక చేసి మా సొంత ఇంటి కల సహకారం చేస్తున్నందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి కాంగ్రెస్ ప్రభుత్వానికి,లబ్ధిదారుల ఎంపికలో నిత్యం అసలైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని గ్రామాలలో పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ గౌడ్ కి,ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



వెల్దండ జూలై 2 (పల్లె వెలుగు దినపత్రిక) వెల్దండ మండలం గుండాల గ్రామంలో గల ఏకలవ్య పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైబర్ క్రైమ్ బ్రాంచ్ డీఎస్పీ గిరి కుమార్ గారు విద్యార్థులకు కొన్ని సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ వివరాలు ఇతరులతో పంచుకోరాదని, సోషల్ మీడియా లో అపరిచిత వ్యక్తులతో స్నేహం చేయరాదని , చక్కగా చదువుకొని సమాజంపట్ల బాధ్యతగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కోడం భాస్కర్, ఏఎస్ఐ జక్కిల్లు, కానిస్టేబుళ్లు శ్రీను,కృష్ణ?, మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేదలకు సొంత ఇంటి కల సాకారం

### కాంగ్రెస్ నాయకులు బాణావత్ శంకర్ నాయక్



వెల్దండ జూన్ 2 (పల్లె వెలుగు దినపత్రిక) కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా నే పేదలకు సొంత ఇంటి కల సాకారం అవుతుం దని కాంగ్రెస్ నాయకులు బాణావత్ శంకర్ నాయక్ అన్నారు.బుధవారం వెల్దండ మండల పరిధిలోని కళ్యాణ్ వాగు తండాలో నిరుపేదలకు మంజూ రైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకర్ నాయక్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడారు... విడతలవారీగా నిరు పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లకు రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో గుండా ల దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ అరుణ్ నాయక్ పంచా యతీ కార్యదర్శి నంద కిశోర్ మాజీ సర్పంచ్ కుమార్ మాజీ ఎంపిటిసి కార్యదాం నర్సింగ్ నాయక్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక (ప్రైమరి) పాఠశాల వంట గది దుస్తుతి-తలకొండపల్లి.

### జాలి, కనికరం లేని ప్రజా ప్రతినిధులు.
### చలనం లేని నాయకులు.
### పట్టించుకోని అధికారులు.
### వంట గది పరిస్థితి చుస్తే సిగ్గు చేటు.
### బాధను తెలుపుతున్న స్కూల్ ఆయమ్మ





తలకొండపల్లి జూన్ 2 (పల్లె వెలుగు దినపత్రిక): తలకొండపల్లి మండల కేంద్రంలో ఐదు, ఆరు.. (5,6) సంవత్సరాల నుండి వంటగది పరిస్థితి. సమస్యను అధికారులు, నాయకులు,ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన ఎన్ని సార్లు వినతి పత్రాలు, ఇచ్చిన పట్టించుకున్న వారు లేరు. గోడల పైన రేకులు లేకపోవడంతో వర్షాకాలం కట్టెలు తడిసి వంట చేయడం ఆలస్యం అవుతుంది. మరియు నేలపై బెడ్డు(బండలు) లేకపోవడంతో కూరగాయలు కోయడం వల్ల వంటలో ఇసుక, రావడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.తలుపులు, కిటికీలు లేకపోవడంతో పంది కొక్కులు, ఎలుకల రంధ్రాలు ఎక్కువైనావి. వర్షాకాలం వర్షాలతో ఇబ్బంది, వేసవి కాలం ఎండలతో ఇబ్బంది,విద్యార్థులు, వంట చేసేవారు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతు ఆవేదనకు గురి అవుతున్నారు.

## ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం ద్వారా కుట్టు మిషన్ల పంపిణీ

### గౌరవఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిగారు.జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారినవీన్ కుమార్ రెడ్డి.




కల్వకుర్తి జూన్ 2(పల్లె వెలుగు దినపత్రిక) నియోజకవర్గ పరిధి ఆమనగల్ లో .బుధవారం రోజుకుట్టు మిషన్ల పంపిణీ. ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం ద్వారా కుట్టు మిషన్ లను పంపిణి చేసిన కేవీఆర్ సేవాదళ వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా.ఆమనగల్లు మండల మాజీ ఎంపీపీ అనిత విజయ్.%చీఖా×% రాష్ట్ర కార్యదర్శి ఫరీద్ . నేడు నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ద్వారా మైనారిటీలకు ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం ద్వారా వివిధ మండలాలకు చెందిన 6 మంది ముస్లిం మైనార్టీ మహిళలకుమంజూరు అయిన కుట్టు మిషన్ ల పంపిణీ కార్యక్రమాన్ని గౌరవ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ కుమార్ రెడ్డి గారి ఆదేశానుసారం. ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి అనితవిజయ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి కెవిఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా గారు మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాదర్ ఖాద్రి. మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి.%ఖచీ÷% నాయకులు సలీం కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తాజా %d%మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

### సింగల్ విండో డైరెక్టర్ - మట్ట వెంకటయ్య గౌడ్



వెల్దండ జూలై 2(పల్లె వెలుగు దినపత్రిక): వెల్దండ మండల కేంద్రానికి చెందిన గద్దం రామస్వామి అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం ఇచ్చారు. తదనంతరం పూలమాలతో నివాళులర్పించారు. అంతేకాకుండా వారి సోదరుడు, గద్దం వెంకటయ్య కి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో: మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి,%వీణ% రఫీక్, ఆమీర్, నాగేశ్వర్, కిష్టాలు, శ్రీను, రమేష్, పుట్ట యాదయ్య, రేవళ్ల రాజు, నాగార్జున, భరత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలి

### జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్



భూపాలపల్లి జూలై 02 పల్లె వెలుగు ప్రతినిధి: ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు.బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు, వారి సమస్యలపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు,స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రోడ్లపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు.మండలంలో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పీ ఏ.సంపత్ రావు,చిట్యాల సీఐ డి.మల్లేష్,టేకుమట్ల ఎస్సై డి.సుధాకర్, సీసీ ఫసియుద్దీన్ పాల్గొన్నారు.



## దమ్ముంటే ప్రజల్లోకి రండి: బొండా ఉమ




ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తమ కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. ఈరోజు ఆయన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా, ఆయన నియోజకవర్గంలోని ఇళ్లకు స్వయంగా వెళ్లి ప్రజలతో మాట్లాడుతూ వారి అభిప్రాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు బొండా ఉమ తెలిపారు. నెల రోజుల పాటు నియోజకవర్గంలోని మొత్తం 267 పోలింగ్ స్టేషన్ల పరిధిలో పర్యటించి, నిరంతరం ప్రజల మధ్యనే ఉంటామని ఆయన వివరించారు. ఈ పర్యటనలో స్థానికంగా ఉన్న డ్రైనేజీ వంటి సమస్యలపై ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా, వాటిని తక్షణమే పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులకు సూచనలు జారీ చేశారు. కూటమి పాలనలో అంతా బాగుందని, సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయని ప్రజలు తమతో ఆనందం వ్యక్తం చేశారని ఉమ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని బొండా ఉమ అన్నారు. "మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని, స్త్రీ నిధిని ఈ ఏడాది ఆగస్టు నెల నుంచి అమలు చేస్తాం. సెంట్రల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం ఇప్పటికే రూ. 240 కోట్లు కేటాయించాం. అధికారం ఉన్నా లేకపోయినా మేం ఎప్పుడూ ప్రజల వద్దకే వస్తాం. ఇప్పుడు 'మై టీడీపీ' యాప్ ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని వేగంగా పరిష్కరించేలా జవాబుదారీతనంతో పనిచేస్తాం" అని ఆయన తెలిపారు. ఇదే సమయంలో వైసీపీపై బొండా ఉమ తీవ్ర విమర్శలు చేశారు. "మా ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న సానుకూల స్పందన చూసి వైసీపీ నేతలు తట్టుకోలేకపోతున్నారు. అందుకే ప్రస్తుతం వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మీడియా ముందు విమర్శలు చేయడం కాదు, దమ్ముంటే ప్రజల వద్దకు వచ్చి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి. మా ప్రభుత్వం ఏ హామీని అమలు చేయలేదో ప్రజల ముందే చెప్పాలి" అని సవాల్ విసిరారు. అసలు హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది గత జగన్ ప్రభుత్వమేనని, కూటమి పాలన గురించి అడిగే నైతిక అర్హత కూడా వైసీపీకి లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మృతుడు కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్ అన్న గారి సహకారంతో ఆర్థిక సహాయం:

కల్వకుర్తి జూన్ 2 (పల్లె వెలుగు దినపత్రిక): కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మున్సిపాలిటీ పాత గ్రామపంచాయతీ రోడ్డులోని నిరుపేద ముస్లిం మైనార్టీ కుటుంబానికి చెందిన తాజ్ గారు అకస్మాత్తుగా మృతి చెందడంతో ఈ విషయాన్ని ఉప్పల వెంకటేష్ మిత్ర మండలి అధ్యక్షుడు టిప్పు సుల్తాన్ ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ అన్నగారు మృతుడు తాజ్ కుటుంబానికి తక్షణ సహాయంగా 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి మున్సిపల్ అధ్యక్షుడు బావండ్ల మధు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు ధారమోని గణేష్, ఉప్పల వెంకటేష్ అన్న మిత్రమండలి అధ్యక్షుడు టిప్పు సుల్తాన్, బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్,మైనార్టీ నాయకులు మక్బూల్, శేఖర్, సారు, గోరే ,అమీర్, షబ్బీర్, ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షమమే టిడిపి ప్రభుత్వ ద్యేయం



- ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన ఘనత టిడిపిదే
- ఎమ్మెల్యే గిత్త జయ సూర్య

**కొత్తపల్లి - పల్లె వెలుగు** : ప్రజల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ద్యేయం మని ఇచ్చిన వాగ్దానాల ను నెరవేర్చన ఘనత టీడీపీకె సాధ్యమని నందికొట్కూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు బుధవారం కొత్తపల్లి మండలంలోని గువ్వల కుంట్ల గ్రామంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రారంభించారు. గువ్వల కుంట్ల, జి వీరాపురం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను వివరించారు ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల్లో వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని, టిడిపి ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందని అన్నారు తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన వెంటనే అభివృద్ధి పనులకు నాంది పలికింది అన్నారు. ఏడాదిలోపే ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుంది అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి వెళ్తున్న సమయంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుంది అన్నారు. ప్రతి ఇంటిలో నుంచి ప్రభుత్వం నుంచి మాకు పథకాలు అందుతున్నాయని చెప్పడం హర్షించ దగ్గ విషయం అన్నారు ప్రజల కోసమే ప్రతి అధికారి పనిచేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు అధికారులు నిర్లక్ష్యం చేస్తే తమ దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే అన్నారు అనంతరం మండలంలో పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు కార్యక్రమంలో మంద్ర సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్



చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ నారపు రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లింగస్వామి గౌడ్, సర్పంచులు మశమ్మ సరస్వతి చంద్రశేఖర్ యాదవ్ విజయ్ కుమార్ తహసిల్దార్ ఉమారాణి ఎంపీడీవో మేరీ ఏపిఎం పుల్లయ్య ఏపీవో విమలమ్మ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జుబేర్ పి ఆర్ ఏ ఈ మద్దిలేటి టిడిపి నాయకులు జానకిరాముడు, పోత నారాయణ,సహదేవుడు, రామిరెడ్డి నాగేశ్వరరావు యాదవ్ అమర్నాథ్ యాదవ్ మోహన్ యాదవ్ శివారెడ్డి లింగన్న సుధాకర్ నారాయణ మన్సూర్ మండల నాయకులు, యూనిట్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో రోడ్లను తక్షణమే మరమ్మతు చేయాలి: సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ డిమాండ్



**నందికొట్కూరు జూలై 2 పల్లె వెలుగు** మునిసిపాలిటీ పరిధిలోని జగనన్న కాలనీ (లేఅవుట్-3) లో రోడ్ల మరమ్మతులు తక్షణమే చేపట్టాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు పీక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ సమీపంలో జగనన్న కాలనీ లో సీపీఐ ఎం ఎల్ పార్టీ నాయకులు కాలనీలో పర్యటించి అక్కడి రహదారి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందరరేగా సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల కురిసిన స్వల్ప వర్షానికే రోడ్లు నీటిమునిగి, ఓ స్కూల్ వాన్ గుంతలో ఇరుక్కుపోయిందని ఆ సమయంలో వాహనంలో చిన్న పిల్లలు ఉండగా, స్థానికులు ట్రాక్టర్ సాయంతో బయటకు లాగడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు. నిన్న రాత్రి వర్షానికి బస్సులు, ఆటోలు మెయిన్ రోడ్డులోనే నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని, కాలనీలో కనీసం గ్రావెల్ లేదా బిల్కుతోలి వేసిన స్థితి కూడా లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు లేకపోవడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కాలనీలో తాత్కాలికంగా గ్రావెల్ రోడ్లు,బోర్లు రిపేర్ చేసి ట్యాంకులకు తాగునీరు అందించాలని వారు కోరారు. అలాగే మున్సిపాలిటీ ఇంజనీరింగ్ సెక్షన్ నుండి ఓ వర్కర్‌ను నియమించాలి అని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాత్రివేళ వెలిగించే వీధిలైట్లు పగలు కూడా వెలుగుతూ ఉండటంతో విద్యుత్ వృథా అవుతోంది. ఈ లోపాన్ని సరిదిద్దకపోతే త్వరలో వీధిలైట్లు పనిచేయకపోయే ప్రమాదం ఉందని, దీంతో రాత్రి సమయంలో విషపురుగులు ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయని నివాసితులు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చెపడుతామని హెచ్చరించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వి. సుధాకర్, షేక్షావలి, మండ్ల స్వాములు, హుస్సేన్ భాష, ఆటో చంద్ర, బి. మధు, ఎస్. మహమ్మద్, సయ్యద్ బాషా, రఫీ, జనార్ధన్, వెంకటశివుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 02 జులై (పల్లె వెలుగు )** లోక కల్యాణం కోసం దేవస్థానం (02.07.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర?మిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుపలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.



## చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆక్రమిత స్థలాలపై కొరడా



**బనగానపల్లె జూలై 2 పల్లె వెలుగు** చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందవరం గ్రామంలో దేవస్థానం స్థలాలను ఆక్రమించిన వారి పై ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఉత్తర్వుల మేరకు దేవస్థానం అధికారులు కొరడా జలిపించారు. అక్రమణకు గురైన స్థలాలను బుధవారం తొలగించారు ఇందులో కంచర్ల మారుతి సత్రము. గట్టు వెంకట రాముడు సత్రాలు కూల్చివేసారు కార్యక్రమం లో డిఇఓ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి పోలీసు సిబ్బంది, పంచాయతీ సెక్రటరి పాల్గొన్నారు. దేవస్థానం యొక్క స్థలాలు, భూములు అన్యాక్రాంతంగా ఆక్రమించుకున్న వారిపైచట్టపరమైన చర్యలు తీసుకొనబడునని ఈవో తెలిపారు.



## కుప్పంకు ఎయిర్ పోర్ట్ తీసుకువస్తా!
## బిబి ముఖ్యమంత్రి చంద్రబాబు



**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు జూలై 2 కుప్పం :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పం పై వరాల జల్లు కురిపించారు. బుధవారం చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కుప్పం రైల్వే స్టేషన్ ఆధునీకరణ, కుప్పం - హొసూరు మధ్య మరో రహదారి రూ. 1,290 కోట్లతో అభివృద్ధి పనులు, రూ. 3.890 కోట్లతో హంద్రీనీవా ద్వారా శ్రీశైలం నుంచి కుప్పానికి నీళ్లు, నియోజకవర్గంలో ఎలక్ట్రిక్ బస్సులు, ఎలక్ట్రిక్ ఆటోలు, ఇంటింటికి సౌర విద్యుత్, అలాగే కుప్పంకు ఎయిర్ పోర్ట్ తీసుకువస్తా అని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడాన్ని బాధ్యతగా తీసుకోవాలి

**బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కఠినమైన చర్యలు:**
**సీపీ సమూహం జి. సుధీర్ బాబు, ఐపీఎస్.,**
**ఆపరేషన్ ముస్కాన్- పోస్టర్ విడుదల చేసిన జి. సుధీర్ బాబు, ఐపీఎస్.,**






**మల్కాజిగిరి పల్లె వెలుగు 02:** సంతోషంగా చదువుకుంటూ, ఆడుకుంటూ ఉండాల్సిన పిల్లల బాల్యాన్ని పాడుచేసే బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని రాచకొండ కమిషనర్ జి. సుధీర్ బాబు.ఐపీఎస్ పిలుపునిచ్చారు. ఆపరేషన్ ముస్కాన్-%శ×% కన్వర్జెన్స్ సమావేశం బుధవారం నేరదేమెట్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో జరిగింది. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ సమాజంలో ఒక వ్యాధిగా మారిందని, ఇది చాలా మంది అమాయక పిల్లల బాల్యాన్ని నాశనం చేస్తోందని అభిప్రాయపడ్డారు. బాల కార్మికులకు మూల కారణం ప్రధానంగా తల్లిదండ్రుల పేదరికం, బలవంతపు భిక్షాటన చేపించే వారి బారిలో చిక్కుకుని వారి బంగారు భవిష్యత్తును కూడా కోల్పోతున్నారని సీపీ అన్నారు. పేదరికం కారణంగా సంఘ వ్యతిరేక శక్తుల చేతుల్లో చిక్కుకున్న పిల్లలు కొన్నిసార్లు బాల నేరస్థులుగా మారే అవకాశం ఉందని, సంఘ వ్యతిరేక శక్తులు చిన్న పిల్లలను ఉపయోగించి నేరాలకు పాల్పడే అవకాశం కూడా ఉందని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కార్మిక మార్కెట్‌లోకి నెట్టవద్దని సీపీ సూచించారు. పిల్లల విద్య కోసం ప్రభుత్వం అనేక ఉచిత సంక్షేమ కార్యక్రమాలు మరియు పథకాలను అందిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సీపీ సూచించారు. బాల కార్మికుల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని, దీనిని ప్రజలు కూడా తమ నైతిక బాధ్యతగా పరిగణించాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాచకొండ నుండి మానవ అక్రమ రవాణా మరియు బాల కార్మికులను నిర్మూలించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు సీపీ పేర్కొన్నారు. "మానవ అక్రమ రవాణాపై మేము ఉక్కుపాదం మోపుతున్నాము మరియు ప్రత్యేక బృందాల ద్వారా పిల్లలను రక్షించాము మరియు అక్రమ రవాణాదారులపై కేసులు నమోదు చేయబడ్డాయని ఆయన తెలిపారు. ఒడిశా మరియు బీహార్ వంటి ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కార్మికుల కోసం వారి ప్రాంతంలో వర్క్ సైట్ పాఠశాలలు ఏర్పాటు చేయబడ్డాయని, తద్వారా వారి పిల్లలు వారి విద్యను కొనసాగిస్తారని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో డిసిపి మహిళా భద్రతా టి. ఉష, సిడబ్ల్యుసి చైర్ పర్సన్లు శ్రీ. కె. నరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా, శ్రీ. ఎ.ఎం. రాజారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, బి. జయశ్రీ, యాదాద్రి-భోంగిరి జిల్లా, శ్రీ టి. శ్యామ్ ప్రసాద్, ఆర్‌డిఓ, మల్కాజ్‌గిరి, శ్రీ కె. నర్సింహరావు, డిడబ్ల్యుఓ, యాదాద్రి-భోంగిరి జిల్లా, శ్రీ ఎం. పూర? చందర్, ఎడి ఓ/ఓ డిఇఓ, విద్య, ఆర్.ఆర్. జిల్లా, డాక్టర్ జి. శోభా రాణి, డిప్యూటి డిఎంహెచ్ఓ, మేడ్చల్-మల్కాజ్‌గిరి, డాక్టర్ గీత, డిప్యూటి డిఎంహెచ్ఓ, రంగారెడ్డి జిల్లా, శ్రీ ఎ. వెంకటేశ్వర్లు, అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ కో-ఆర్డినేటర్, మేడ్చల్‌కు చెందిన బి సి పి ఓ ఎండి. ఇంత్యాజ్ రహీమ్, రంగారెడ్డికి చెందిన బి సి పి ఓ జి. ప్రవీణ్ కుమార్ %ఉ% యాదాద్రి జిల్లాకు చెందిన బి సి పి ఓ కవిత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి. సాయి సుమన్, ఏ హెచ్ టి యు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ . ఎస్. దేవేందర్, అన్ని రెవెన్యూ, హెల్త్, ఎడ్యుకేషన్, లేబర్ డిపార్ట్‌మెంట్ల అధికారులు, ఎన్ జి ఓ చైల్డ్‌లైన్ మరియు (9) డివిజనల్ టీమ్ ఆఫీసర్లు,ఏ హెచ్ టి యు సిబ్బంది పాల్గొన్నారు.



## అమెరికా నుండి తిరిగి వచ్చిన వంకదార దంపతులకు ఘన స్వాగతం!



**సిరివెళ్ల మండలం, కోటపాడు గ్రామం:** అమెరికా పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని, కోటపాడు గ్రామ వాస్తవ్యులు వంకదార శేష పని మరియు లక్ష్మీదేవి గారు బుధవారం తమ స్వగ్రామానికి క్షేమంగా చేరుకున్నారు. వారి రాక సందరరేగా కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు మరియు గ్రామ ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన దంపతులను ఆత్మీయంగా ఆహ్వానించారు. క్షేమంగా తిరిగి వచ్చినందుకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. వంకదార దంపతులు అమెరికాలో తమ పర్యటన విశేషాలను కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. వారికి అందిన స్వాగతం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.

## మానవ సేవయే మాధవ సేవ పిఎన్ఆర్





**మల్కాజిగిరి పల్లె వెలుగు 02:** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతన్న అడుగు జాడలలో నడుస్తు మరియు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆదేశాల మేరకు వినాయక నగర్ డివిజన్ లో నివాసం ఉంటున్న ఒక నిరుపేద వ్యక్తి మోహన్ కు కాళ్ళు విరిగి అవస్థపడుతున్నాడని ఇక ఏపని చేసుకోలేదని కొంత మంది మా కార్యకర్తల ద్వారా తెలుసుకొని వారి కుటుంబానికి 15వేల రూపాయలతో కనీసం రెండు నెలలకు సరిపోయే నిత్యావసర సరుకులు కోనివ్వటం జరిగింది. ప్రతి నిరుపేద కుటుంబాలకు మైనంపల్లి హనుమంతన్న ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ఉంటాయని కోరుకుంటున్నాను. అందరూ బాగుండాలి అందులో నేను ఉండాలి అంటూ రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై ప్రత్యేక్షంగా పోరాడే అవకాశాన్ని ప్రజలు కల్పిస్తారని ఆశిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి పిఎన్ఆర్ గ్రూప్ సభ్యుల సహకారం ఉండడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## "ఇంగ్లీష్" గెస్ట్ లెక్చలర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి.
**రఘు రామాచార్యులు.**
**ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్.**

**నందికొట్కూరు జులై 2( పల్లె వెలుగు** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఖాళీగా ఉన్న ఇంగ్లీష్ పోస్ట్ కు గెస్ట్ లెక్చరర్ ప్రాతిపదికన దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ రఘురామాచార్యులు తెలిపారు. బుధవారం వారు పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ఇంగ్లీష్ సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేట్ లో 50% మార్కులు సాధించిన నిరుద్యోగులు నాలుగవ తేదీలోగా దరఖాస్తు చేసుకొని , ఐదవ తేదీ కళాశాల నందు జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. టీచింగ్ లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.

## మద్యానికి బానిసైన భర్త పై భార్య ఫిర్యాదు

**బనగానపల్లె జులై 2 పల్లె వెలుగు** బనగానపల్లె మండలం నందవరం గ్రామానికి చెందిన కొమ్ముర‌మాదేవి వయసు 35 సంవత్సరాలు అనే మహిళను ఆమె భర్త పేరు కొమ్ము శేఖర్ తాగుడుకు బానిసై గత కొంతకాలం నుండి సంసారాన్ని పట్టించుకోకుండా ఆమెపై అనుమానంతో మానసికంగా శారీరకంగా వేధిస్తున్నాడు. ఇదే విషయంలో రెండు వారాల క్రితం కొమ్ము శేఖర్ తన భార్య అయిన రమాదేవి తో గొడవపడి కాళ్లతో చేతులతో కొడుతూ ఉండగా రమాదేవి అమ్మ అయిన నారాయణమ్మ అడ్డుగా వెళ్ళగా ఆమెను కూడా కొమ్ము శేఖర్ మరియు అతని అన్న అయిన కొమ్ము మహేష్ కొట్టి ఆమెను గాయపరిచి నోటికి వచ్చినట్టు తిట్టి అడ్డుగా వస్తే చంపుతా మనీ బెదిరించారని బాధితురాలు కొమ్మురమాదేవి బుధవారం నందివర్గం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితురాలికి ఒక కొడుకు ఒక కూతురు సంతానం.

## ఉచిత యోగా శిక్షణ





**శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 02 జులైపల్లె వెలుగు** చంద్రవతి కల్యాణమండపంలో నిన్న ప్రారంభించిన యోగశిక్షణా కార్యక్రమము కొనసాగింది. వారంలో రెండు రోజులపాటు అనగా ప్రతీ మంగళ, బుధవారాలలో ఈ యోగశిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుంది. సిబ్బంది. స్థానికులు మరియు యాత్రికుల సౌకర్యార్థం ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. మనరాష్ట్రంతో పాటు తెలంగాణా, కర?టక రాష్ట్రాలలో యోగా శిక్షణను ఇచ్చిన ప్రముఖ యోగా గురువు యోగాచార్య శ్రీ గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం, ఒంగోలువారు ఈ శిక్షణను ఇవ్వడం జరుగుతోంది. ఈనాటి శిక్షణా కార్యక్రమములో యోగాగురువు ఆయా అంశాలను వివరిస్తూ ముందుగా సూక్ష్మ వ్యాయామాన్ని చేయించారు. తరువాత భద్రాసనం, వజ్రాసనం ఉష్ట్రాసనం, శశాంకాసనం, మండూకాసనం. మొదలైన ఆసనాలు వేయించబడ్డాయి. ఆయా ఆసనాల విశేషాలను ప్రయోజనాలను వివరిస్తూ యోగాచార్యులు శిక్షకులు పలు యోగాసనాలను సాధకుల చేత చేయించారు. కాగా ఈనాటి శిక్షణ కార్యక్రమానికి 220 మంది హాజరయ్యారు.



పల్లె వెలుగు

గురువారం 03-07-2025

## జులై 7న గ్రామ గ్రామాన, బస్తీలలో డివిజన్ లో దండోరా జెండాను ఎదురవేయండి




**మల్కాజిగిరి పల్లె వెలుగు 02:** ఎమ్మార్పీఎస్,ఎం జె ఎఫ్, వి హెచ్ పి ఎస్ అనుబంధ సంఘాల మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ పిలుపు. ఎమ్మార్పీఎస్ 31వ ఆవిరావ దినోత్సవాన్ని ప్రతి మాదిగ బస్తీలో ప్రతి గ్రామంలో వాడవాడనా కన్నుల పండగ నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కా అనుబంధ సంఘాలు ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం మల్కాజ్గిరి నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం వద్ద ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులతో కలిసి ఎలక్షన్ మాదిగ మీడియాతో మాట్లాడుతూ గత 25 రోజుల నుండి జిల్లాలోని ప్రతి గ్రామాన,మున్సిపాలిటీలలోని ప్రతి బస్తీ,ప్రతి వార్డున మాదిగ యువకులు,విద్యార్థులతో కలసి పెద్ద ఎత్తుననూతన కమిటీల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. యువకులు కూడా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని చెప్పారు. నూతనంగా ఏర్పడ్డ కమిటీల ఆధ్వర్యంలో బస్తీలలో గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నూతన జెండా గద్దెలను ఏర్పాటు చేసుకొని 7వ తేదీన జెండాలను ఎగురవేస్తూ సభలను నిర్వహిస్తూ 30 సంవత్సరాల ఉద్యమ సూార్తేని,ఉద్యమం సాధించిన విజయాలను ప్రజలకు తెలపాలనిచెప్పుకొచ్చారు. 30 ఏళ్ల ఉద్యమ సూార్తేని ప్రతి గ్రామంలో ప్రతి వాడలో అన్ని సంఘాలకు తెలిపేందుకు అనుబంధ సంఘాలను కలుపుకొని పద్మశ్రీ మందక ృష? మాదిగ సాధించిన పెట్టిన (ప్రభుత్వ) ప్రజా సంక్షేమ పథకాలను అందజేసే విధానాన్ని ప్రతి ఒక్కరికి వివరించాలని సూచించారు.30 సంవత్సరాల లో ఉద్యమానికి సహకరించిన ప్రతి వర్గానికి క ృతజ్ఞతలు తెలపాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కెశపాగ రామచంద్ర, ఏం జే ఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివ మాదిగ, వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్ వినయ్ మాదిగ, సీనియర్ నాయకులు మాషపాక రమేష్ మాదిగ,సూరంపల్లి అంజయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## మేడారం మహాజాతర తేదీలు ఖరారు...




**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) నంది పత్రిక:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవమైన మేడారం మహాజాతర-2026 తేదీలు ఖరారయ్యాయి. ఈమేరకు ఖరారు చేసిన జాతర తేదీలను వెల్లడిస్తూ మేడారం జాతర పూజారుల సంఘం దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కు లేఖను అందజేసింది. వచ్చే జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు మేడారం జాతర జరగనుంది. జనవరి 28వ తేదీ బుధవారం సాయంత్రం ఆరు గంటలకు సారలమ్మ అమ్మవారిని గద్దెకు తీసుకువస్తారు. ఇదేరోజున గోవిందరాజు, పగిడిద్దరాజులను కూడా వారి వారి గద్దెలకు తీసుకువస్తారు. అదేవిధంగా 29వ తేదీన సాయంత్రం ఆరు గంటలకు సమ్మక్క తల్లిని గద్దెకు తీసుకువస్తారు. ఆ తర్వాత రోజైన జనవరి 30న భక్తులు మొక్కులు సమర్పిస్తారు. జనవరి 31వ తేదీన సాయంత్రం ఆరు గంటలకు వనదేవతలు తిరిగి వనప్రవేశం చేస్తారు.

# ప్రతిపక్షంలో ఉన్న ప్రజాపక్షంలో ఉన్న ఒక్కటే తీరు..
# అధికారంలో ఉన్నా అదే హెూరు...

### కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటున్న మంత్రి సీతక్క..
### కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి

**ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు) జూలై 2:** ములుగు నియోజకవర్గంలో వారానికి రెండుసార్లు కార్యకర్తలకుఅందుబాటులో ఉంటున్న మంత్రి సీతక్క మరియు జిల్లాలోని కార్యకర్తలతో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గురించి ములుగు గడ్డమీద నిలబడి మాట్లాడితే తెలుస్తుంది ఎవరి రాజకీయం ఏంటో అని అక్రమదందాలు,అవినీతి జరిగింది గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి అవినీతి ఆరోపణలకు చోటులేదు

**మాటలు అదుపులో పెట్టుకుంటే మంచిది** చాటుకు లేఖ రాయటం కాదు ముందుకు వచ్చి సవాల్ విసురు ప్రజల మన్ననలు పొందుతున్న వారిపై ఇంత ఓర్వలేనితనం ఎందుకు.. మీకు హెచ్చరిస్తున్నది ఒక్కటే.. చర్చకు దిగి మాట్లాడుదా%శీ.. %నిన్న నమస్తే తెలంగాణ పేపర్ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పై వచ్చిన వార్తలు అన్ని అసత్యాలు అని కావాలనే టిఆర్ఎస్ పార్టీ వాళ్లు నాగన్న అనే వ్యక్తి పేరుమీద తప్పుడు వార్తలు రాపించి పైడాకుల అశోక్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికైనా ఇలాంటి పిచ్చి పిచ్చి మాటలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి ఉన్నారు పిసిసి ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కి “”నాగన్న”” అనే పేరుతో రాసిన లేఖ ముమ్మాటికీ కల్పితం అన్నారు.మంత్రి సీతక్క పై ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలకు కండ్లు ఓర్వలేక కావాలనే కుట్రలు చేస్తున్నారు. సీతక్క మంత్రి అయిన దగ్గర నుంచి ములుగు జిల్లా అభివ ృద్ధిపథం లో ముందుకు పోతుందని వేలాది కోట్ల రూపాయలు తీసుకువచ్చి ములుగు జిల్లాను అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకపోతుందని గత ప్రభుత్వంలో మీరు ఏనాడైనా ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేశారా అని ఇల్లు లేని ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ములుగు నియోజకవర్గానికి సుమారు 5000 మంజూరు చేయించి త్వరలో మరొక వెయ్యి ఇండ్లు మంజూరు కి సీతక్క క ృషి చేస్తుందని ప్రతిపక్షాలకు ఇదంతా కనిపించడం లేదా అని ఇక మా జిల్లా అధ్యక్షుని విషయానికొస్తే పైడాకుల అశోక్ ఎప్పటికీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని అది చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నాయకులు ఎవరో ఒకరి పేరు మీద తప్పుడు లేఖలు స ృష్టించి శునకానందం పొందుతున్నారని ఇప్పటికైనా మీరు చేస్తున్న పిచ్చి పిచ్చి ఆరోపణలు మానుకోవాలని లేనిచో గత ఎన్నికల్లో మీకు ఎలాగైతే ప్రజలు బుద్ధి చెప్పారో అదే రీతిలో రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో మీ పార్టీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఇది గుర్తుంచుకోవాలని ఈ సందరరేగా బిక్షపతి బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు



## ఎల్బి స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సభను విజయవంతం చేయాలి..
### ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్.



**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు జూలై 2 :** శుక్రవారం జూలై 4న గ్రామస్థాయి నేతలతో హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. ఎల్బి స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభను గ్రామస్థాయి మరియు డివిజన్ స్థాయి కార్యకర్తలతో నేరుగా మాట్లాడాలని ఆలోచనతో నిర్వహించ తలపెట్టిన సభకు ఎఐసిసి అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని, ఆ సభను విజయవంతం చేయాలని ములుగు జిల్లాలోని అన్ని మండలాల మరియు గ్రామాల నాయకులకు మరియు కార్యకర్తలకు డిసిసి అధ్యక్షుడు అశోక్ పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలి

### టిఆర్ఎస్వి ములుగు జిల్లా నాయకులు దుర్గం రాజ్ కుమార్ డిమాండ్



**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జూలై 2 :** టిఆర్ఎస్ పార్టీ విద్యార్థులకు, నిరుద్యోగులకు సంపూర? మద్దతు ఇస్తుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు మరియు విద్యార్థులకు 6 గ్యారెంటీలో 420 హామీలు చిరాక తెలంగాణలో పోరాడుతూనే ఉంటాం మహిళలకు 2500 ఇస్తానని మాట ఇచ్చిన మంత్రి సీతక్క ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదు ఆసరా పెన్షన్ 4000 ఇస్తానన్న ఇవ్వకుండా ఎందుకు కాలయాపన చేస్తుంది అదేవిధంగా విద్యార్థులకు విద్యా భరోసా కార్డు ఇస్తానని చెప్పావు ఇంతవరకు విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ రిలీజ్ చేయకుండా విద్యార్థులను ఆగమ చేస్తున్న ప్రభుత్వం రైతులకు పేరుమీద ఎకరానికి 15000 ఇస్తానని మేనిఫెస్టోలో చెప్పిన మాట రైతు కూలీలకు 12,000 ఇస్తానని చెప్పారు ఇంతవరకు ఇచ్చారని మేము అడుగుతున్నాం ఇస్తానని చెప్పారు అదేవిధంగా కల్యాణ లక్ష్మి ఈసారి మీరు రాగానే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని మాటిచ్చారు ఇంతవరకు ఎవరికిచ్చారు అని మేము అడుగుతున్నాం మొన్న అర్హులైన పేద నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అర్హులైన వారికి ఎవరికీ ఇవ్వడం లేదు కాంగ్రెస్ పార్టీ వాళ్లకే ఇచ్చారు అని తెలిపారు

## 2026 మేడారం మహా జాతర తేదీలు ఖరారు..

### పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు

**ములుగు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు) జులై 2 :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతర గా పేరుగాంచిన సమ్మక్క %--% సారలమ్మ మహా జాతర 2026 లో జరగబోయే తేదీలను పూజారుల సంఘం ఖరారు చేసింది. పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, కార్యదర్శి చందా గోపాల్ రావు నేత ృత్వంలో సంఘ సభ్యులు సమావేశమై 2026 జనవరి 28 నుంచి 31 వరకు మహా జాతర జరగబోయే తేదీలను ప్రకటించారు. 2026 జనవరి 28 బుధవారం సాయంత్రం 6 గంటలకు



కన్నెపల్లి నుండి సారలమ్మ, ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామం నుండి గోవింద రాజు, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడెం (గంగారం) మండలం పూనగల్లు గ్రామం నుండి పగిడిద్ద రాజు లు గద్దెలకు చేరుకుంటారు. 2026 జనవరి 29 గురువారం సాయంత్రం 6 గంటలకు సమ్మక్క వనదేవత చిలకలగుట్ట నుండి ప్రభుత్వ లాంఛనాల ప్రకారం నివాసి సాంప్రదాయ పద్ధతిలో గద్దెకు చేరుకుంటారు. 2026 జనవరి 30 శుక్రవారం భక్తులు తమ మొక్కుబడులను సమర్పించుకుంటారు. 2026 జనవరి 31 శనివారం సాయంత్రం 6 గంటలకు అమ్మవార్లు వనప్రవేశం తో జాతర ముగింపు ఘట్టం పూర్తవుతుందని పూజారులు తెలిపారు. పూజారుల సంఘం చేసిన ప్రకటన ప్రకారం అధికారికంగా జాతర నిర్వహణాధికారులు పరిశీలించి సమీక్షించనున్నారు. మేడారం జాతరకు లక్షలాది భక్తులు దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా విచ్చేస్తారు. దీంతో ఏర్పాట్ల విషయంలో ముందస్తు ప్రణాళిక ఎంతో కీలకం అవుతుంది.

## చంద్రబాబు, రేవంత్ మధ్య చీకటి ఒప్పందం ఉంది: హరీశ్ రావు

ఏపీ సీఎం చంద్రబాబు కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ‘బ్యాగ్ మ్యాన్’గా మారి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రాష్ట్ర హక్కులు, ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుంటే, రేవంత్ రెడ్డి మాత్రం కేవలం తన రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగతి భవన్‌లో నీటిపారుదల శాఖపై ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ ప్రజెంటేషన్ చూస్తే హైదరాబాద్‌లో కాకుండా అమరావతిలో ఇచ్చినట్లుందని, దాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే తయారు చేసిందనే అనుమానం కలుగుతోందని ఆయన ఎద్దేవా చేశారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ సీఎం ఎలా ముందుకు తీసుకెళ్తున్నారో, ఎలాంటి వ్యాఖ్యలు చేశారో ఆ ప్రజెంటేషన్‌లో ఉద్దేశపూర్వకంగానే చూపించలేదని ఆరోపించారు. “బనకచర్ల కట్టే చంద్రబాబు రేవంత్‌కు దేవుడిలా కనిపిస్తున్నారు. అదే బనకచర్లను ఆపాలని పోరాడుతున్న బీఆర్ఎస్ మాత్రం చచ్చిన పాములా కనిపిస్తోంది” అని హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్‌ను చచ్చిన పాముతో పోల్చడంపై హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ నిజంగానే చచ్చిన పాము అయితే, కాంగ్రెస్ నేతలు నిద్రలో కూడా దాని గురించే ఎందుకు కలవరిస్తున్నారని ప్రశ్నించారు. పదకొండేళ్లుగా కేంద్రంలో అధికారంలో లేని కాంగ్రెస్ పార్టీ కూడా చచ్చిన పామేనా? అని ఆయన నిలదీశారు. టెక్నికల్‌గా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయినా, ఆయన మనసంతా ఏపీ వైపే ఉందనే విషయం రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు. బనకచర్ల విషయంలో రేవంత్ రెడ్డి, చంద్రబాబు మధ్య తెరవెనుక ఒప్పందాలు జరిగాయని హరీశ్ రావు ఆరోపించారు. 2024లో ప్రజాభవన్ వేదికగా రేవంత్ రెడ్డి, బెజవాడ వేదికగా ఉత్తమ్ కుమార్ రెడ్డి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపారని అన్నారు. దీనికి కొనసాగింపుగా, 2024 నవంబర్ 15న, ఆ తర్వాత డిసెంబర్‌లోనూ ఏపీ సీఎం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశారని, ఈ లేఖలన్నీ బయటకు వచ్చినా రేవంత్ రెడ్డి మౌనంగా ఉన్నారని దుయ్యబట్టారు. ఈ కుట్రను తాను ఈ ఏడాది జనవరి 24న ప్రెస్ మీట్‌లో బయటపెట్టానని, ఆ తర్వాతే తెలంగాణ ప్రభుత్వం తరఫున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంతకు ముందు తేదీ వేసి కేంద్రానికి లేఖ రాశారని హరీశ్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ చేసిన పోరాటం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీఓఆర్) ప్రక్రియ తాత్కాలికంగా ఆగిందని, ఇది తమ పోరాట ఫలితమేనని స్పష్టం చేశారు. అపెక్స్ కమిటీ సమావేశంలో బనకచర్ల అంశం చర్చకు రాలేదని, కేవలం సముద్రంలోకి వ ృథాగా పోతున్న 3 వేల టీఎంసీల నీటిపై ఇరు రాష్ట్రాలు కూర్చుని మాట్లాడుకోవాలని మాత్రమే నిర?యించారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి నదీ బేసిన్లపై కనీస అవగాహన లేదని, అహంకారంతో మాట్లాడితే ప్రజలు అధఃపాతాళానికి తొక్కడం ఖాయమని హెచ్చరించారు.

## కాంగ్రెస్ నాయకులు అవగాహన లేని ఆరోపణలు చేయడం మానుకోవాలి..

### అనుమల సురేష్
### మాజీ ఎంపిటిసి, ములుగు మండల కార్యదర్శి

**ములుగు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) జూలై 2 :** నిజాలను నిరరేయంగా రాసిన పత్రికలపై కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు.లి ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ హన్మకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారి ముందట ఈ లేఖ విడుదలైందని పత్రికలో ప్రచురించిన విషయం మీరు చూడలేదా.. కళ్ళు ఉండి చూడలేక పోతున్నారా? పసపు పచ్చ కాంగ్రెస్ కు, మూడు రంగుల కాంగ్రెస్ కు, మధ్య గ్రూప్ రాజకీయ లతో మీ కుంపటి మధ్య లో మా బిఆర్ఎస్ పార్టీ నీ లాగడం మీ అవగాహన లేని రాజకీయ నీతి కి నిదర్శనం.

నాగన్న నో ,నాగిరెడ్డి నో, నాగేశ్వర్ రావునో, వీరే తేల్చుకోవాలి . కానీ బిఆర్ఎస్ పై నిందలు వేయడం, మీయొక్క పనికిమాలిన చర్యగా భావిస్తున్నా. నాగన్న పేరుతో విడుదల లేఖను బిఆర్ఎస్ పార్టీ పై రుద్దే ప్రయత్నం చేస్తే సయించబోమని హెచ్చరిస్తున్నాం... కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తూ ప్రతిపక్ష నాయకులపై నిందారోపణలు చేయడం సిగ్గుచేటు.. బిఆర్ఎస్ పార్టీ అంటేనే క్రమశిక్షణ మారుపేరు.. అధికారంలో ఉండి కూడా కాంగ్రెస్ నాయకులు ఇలాంటి ఆరోపణలు చేయడం మానుకోవాలని హితువు పలికారు ములుగులో బిఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో ప్రజలకు తెలుసునని కాంగ్రెస్ నాయకులు ఈ విషయం చెప్పాల్సిన అవసరం లేదన్నారు... కాంగ్రెస్ నాయకులు తప్పుడు లేఖలను స ృష్టిస్తూ స్కీంములు ఎగ్గొట్టే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు ఉంది స్థానిక సంస్థల కోసమే కాంగ్రెస్ పార్టీ లేఖల పేరుతో డ్రామా.... బిఆర్ఎస్ ప్రభుత్వంలో ములుగు జిల్లాకు జిల్లా కలెక్టరేట్, మెడికల్ కాలేజ్, తెచ్చిన ఘనత టిఆర్ఎస్ దే.. గత పది సంవత్సరాలలో ములుగు జిల్లాకు 5 వేల కోట్ల రూపాయలు తెచ్చిన ఘనత టిఆర్ఎస్ దే గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం కాంగ్రెస్ నాయకులకు ఉందని అన్నారులి కాంగ్రెస్ నాయకులు అనవసరమైన విషయాల మీద ప్రతిపక్ష నాయకుల పై నిందలు వేస్తే సహించబోమని మాజీ ఎంపిటిసి అనుమల సురేష్ హెచ్చరించారు..



## చంద్రబాబును కాపాడాలి.. కేసీఆర్ ను తిట్టాలి.. ఇదే రేవంత్ రెడ్డి పని: గంగుల

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీపీ) ఒక ప్రహసనమని, అందులో కొత్తదనం ఏమీ లేదని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. కేవలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నిందించడం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కాపాడటమే రేవంత్ పని అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టుపై ప్రభుత్వం యుద్ధం ప్రకటిస్తుందని ఆశిస్తే, అందుకు భిన్నంగా పాత పాటనే పాడారని గంగుల ఎద్దేవా చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పేరుతో లక్షల రూపాయల ప్రజాధనాన్ని వ ృథా చేశారని మండిపడ్డారు. ఈ అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు వాస్తవాలను బయటపెట్టి, ప్రభుత్వాన్ని నిద్రలేపారని అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేవలం లేఖ రాయడంతోనే సరిపెట్టారని, సమస్య తీవ్రతను కేంద్రానికి వివరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. “ప్రభుత్వం వద్ద సరైన సమాచారం లేదు. ఎంతసేపూ రోజా రొయ్యల పులుసు గురించి మాట్లాడటం తప్ప రేవంత్, ఉత్తమ్‌లకు విషయంపై పట్టు లేదు” అని గంగుల వ్యాఖ్యానించారు. కేసీఆర్ గోదావరి జలాలు వాడుకోమని చెప్పడం బనకచర్లకు అనుమతి ఇచ్చినట్టు ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బనకచర్ల అంశంపై చర్చించేందుకు ప్రభుత్వం వెంటనే అసెంబ్లీని సమావేశపరచాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఈ సందరరేగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, “వచ్చే సోమవారమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com